Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక : 307 పేజీలు 8 వెల : 5 బుధవారం 09 ఏప్రిల్ 2025




## వలంటీర్లను మోసం చేసిన
# జగన్ ప్రభుత్వం

**వారికి సంబంధించి అధికారిక ఉత్తర్వులు లేవు**

**జీతభత్యాల విషయంలోనూ స్పష్టత లేదు**

అరకు:వాలంటీర్లకు ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా వేతనాలు పెంచడంపై మొదటి క్యాబినెట్ సమావేశంలోనే చర్చించామనిడిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. అయితే వాలంటీర్లకు సంబంధించి గత ప్రభుత్వం అధికారికంగా ఎలాంటి జీవోలు ఇవ్వలేదన్నారు. సరైన ఉత్తర్వు పత్రాలను, జీతభత్యాలను లేకుండానే వారిని గత ప్రభుత్వం నియమించింది. గౌరవ వేతనాలు విచిత్రంగా ఎక్కడ నుంచి అందించిందో కూడా తెలియని పరిస్థితి కనిపించింది. నేను ఈ విషయంపై చర్చకు తీసుకురాగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ పరిశీలన చేసి వాలంటీర్లకు సంబంధించి ఎలాంటి అధికారిక నియామకాలు జరగలేదని గుర్తించారు. వాలంటీర్ల ఉద్యోగాల పేరుతో గత వైసీపీ ప్రభుత్వం వారిని నిలువునా వంచించిందని ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. వాలంటీర్లను సేవ చేయడానికి తీసుకొని గౌరవ వేతనాల పేరుతో అనధికారిక చెల్లింపులు జరిపినట్లు-తెలుస్తోందన్నారు. పేరుకు ప్రభుత్వ ఉద్యోగాలు అని నమ్మించి, పూర్తిగా వారు ఏ కోవలోకి చెందకుండా పని చేయించుకున్నారని స్పష్టం చేశారు. అసలు జీతాలు ఎక్కడ నుంచి వచ్చాయో వాలంటీర్లు అంతా సంఘ నాయకులను ప్రశ్నించాలని, విచిత్రమైన అకౌంటింగ్ తో యువతను నిలువునా మోసం చేసిన ఘనత గత ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. యువత జీవితాలు బాగుండాలని కలలు కనే వ్యక్తినని, వాలంటీ-ర్లను ఆదుకునే విషయంలో సరైన దారి వెతుకుతామని శ్రీ పవన్ కళ్యాణ్ గారు హామీ ఇచ్చారు. అల్లూరి సీతా రామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం కురుడి గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్థులు చెప్పిన సమస్యలు అసాంతం విన్నారు. వాటిని రాసుకున్నారు. అనంతరం సమస్యలపై అధికారులకు తగు సూచనలు చేసి పరిష్కార మార్గాలు వెతకాలని చెప్పారు. ఈ సందర్భంగా కొందరు యువత వాలంటీర్ల సమస్యలను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకొచ్చారు. ఇకపోతే తన పర్యటనలో గిరిజనులు గంజాయి సాగు జోలికి వెళ్లొద్దని అన్నారు. గంజాయి కంటే తులసి, మారేడు మొక్కలు నాటడం మంచిది. మేము పనిచేయడానికి సిద్ధంగా ఉన్నాం. మీకు సమస్యలు ఉంటే వాటిని తీర్చడానికి మేము పని చేస్తాం. తప్పు జరిగినప్పుడు మాట పడటానికి కూడా సిద్ధంగానే ఉన్నాం. నాకు మొదట నుంచి ప్రకృతి అంటే ప్రేమ, అడవి అంటే అభిమానం. నేను గిరిజనుడుగా పుట్టలేదు కానీ నాలో గిరిజన మనస్తత్వం ఉంది. అడవి బిడ్డల ఆక్రందన, వేదన నా మనసుకు ఎప్పుడు తాకుతూనే ఉంటాయి. వారి కష్టం నా కష్టం అనుకుంటాను. అడవి బిడ్డల ప్రేమ, అభిమానం నా మనసుకు ఎప్పుడూ తాకుతూనే ఉంటుంది' అన్నారు. ఈ



కార్యక్రమంలో యలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్పీ అమిత్ బర్దార్, ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ ఎస్.దొన్ను దొర, జనసేన నాయకులు వంపూరు గంగులయ్య తదితరులు పాల్గొన్నారు.



# శరవేగంగా భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు

**71శాతం పనులు పూర్తి కావచ్చాయి**

**కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి**

**విజయనగరం:** భోగాపురం ఎయిర్ పోర్ట్ త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకుని రావడమే తమ లక్ష్యమని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఎయిర్‌పోర్టు పనులు త్వరలో పూర్తి చేస్తామని వెల్లడించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. ఇప్పటి వరకు 71 శాతం పనులు అయ్యాయని తెలిపారు. మట్టి పనులు వందశాతం, రన్ వే 97శాతం, ట్యాక్సీ వే 92శాతం,-టెర్మినల్ బిల్డింగ్ 60 శాతం, ఏటిసి 72 శాతం, ఇతర బిల్డింగ్స్ 43 శాతం చేశామని చెప్పారు. ఎయిర్ పోర్ట్‌కు యాక్సిస్ రోడ్లు కూడా 37 శాతం పూర్తయ్యాయని చెప్పారు. తొమ్మిది నెలల్లో 29 శాతం నుంచి 71 శాతానికి తీసుకు వచ్చామన్నారు. త్వరలో దేశవ్యాప్తంగా మూడు గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు అందుబాటులోకి రానున్నాయని.. అందులో భోగాపురం ఒకటి కావటం గర్వకారణమని చెప్పుకొచ్చారు. త్వరలో తాజ్ సంస్థ హోటల్ నిర్మాణం చేయనుందని తెలిపారు. 3.8 కిలోమీటర్ల మేర పెద్ద రన్ వే నిర్మాణం భోగాపురంలో జరుగుతోందన్నారు. ఎయిర్ పోర్ట్ పనులు

మిగతా 2లో



## రేవంత్ రెడ్డిని కాపాడుతుందే బీజేపీ నాయకత్వం

**బీజేపీ, కాంగ్రెస్ ఉమ్మడి సిఎం రేవంత్‌రెడ్డి**

**రక్షణ కవచంగా నిలిచిన బండి సంజయ్**

**మీడియాతో కెటిఆర్**

హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డిని కాపాడుతుందే బీజేపీ నాయకత్వమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కెటి రామారావు ఆరోపించారు. దేశంలో అత్యంత పవర్ ఫుల్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని తెలిపారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యంగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం కేటీఆర్ మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా ..బీజేపీ, కాంగ్రెస్ ఉమ్మడిగా బలపర్చిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని చెప్పారు.రేవంతర్ రెడ్డికి బండి సంజయ్ రక్షణ కవచమని కేటీఆర్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అనుకుంటే హెచ్‌సీయూ భూముల అమ్మకం ఆపలేదా అని నిలదీశారు.రాజకీయ బాంబులు పేలకపోవటంతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సైలెంట్ అయ్యారని విమర్శించారు. అమృత్ టెండర్లలో అవినీతి జరిగిందని బీజేఎల్పీ లీడర్ మహేశ్వరరెడ్డి కూడా అన్నారని కేటీఆర్ గుర్తుచేశారు. రేవంత్, రాహుల్ (ఆర్ఆర్) టాక్స్ అని స్వయంగా ప్రధాని మోదీ అన్నారని... కానీ యాక్షన్ ఎందుకు తీసుకోలేదని కేటీఆర్ ప్రశ్నించారు. బీజేపీ కోసం తామెందుకు.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉంటామని అన్నారు. హైదరాబాద్ పరిధిలో పోటీకి తమకు సరిపడా నంబర్ లేదని చెప్పారు. ఎన్నికల్లో పోటీపై తమ విధానం తమకు ఉంటుందని అన్నారు. ఎల్పీజీ ధర పెంచి కేంద్ర ప్రభుత్వం ప్రజల నడ్డి విరుస్తోందని విమర్శించారు. హెచ్‌సీయూ భూముల విషయంలో కేంద్రమంత్రి బండి సంజయ్‌కు అంత ఉలికిపాటు ఎందుకని కేటీఆర్ ప్రశ్నించారు. జాతీయ పార్టీలను నమ్ముకుంటే తెలంగాణ మునిగినట్లేనని విమర్శించారు. వరంగల్ సభ ద్వారా ఇదే సందేశాన్ని కేసీఆర్ ప్రజలకు ఇవ్వబోతున్నారని తెలిపారు. హాస్టల్స్, గురుకులాల్లో సన్న బియ్యం ప్రవేశపెట్టిందే కేసీఆర్ అని చెప్పారు. సన్న బియ్యం కాన్సెప్ట్ కొత్తదేమీ కాదని అన్నారు. లోకల్ బాడీ ఎన్నికలు పెడితే.. కాంగ్రెస్‌కు ఉన్న ఆదరణ ఏంటో తెలుస్తుందని కేటీఆర్ తెలిపారు. నీటి కేటాయింపుల విషయంలో ఏపీ తరుపున వాదనలు వినిపించిన ఆదిత్యనాథ్ దాస్‌ను తెలంగాణ అడ్వైజర్‌గా నియమించడం ఏంటని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. చంద్రబాబు చెప్పినందున.. ఆదిత్యానాథ్ దాస్‌ను పెట్టుకున్నారేమోనని విమర్శించారు. తెలంగాణకు వ్యతిరేకంగా కొట్లాడిన వ్యక్తిని రాష్ట్ర ప్రభుత్వం నియమించటం ఏంటని కేటీఆర్ నిలదీశారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న నీటి సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శలు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గోదావరి, కృష్ణా జలాల్లో విచ్చలవిడిగా జలదోపిడికి పాల్పడ్డారని ఆరోపించారు. కాంగ్రెస్‌కు కేసీఆర్‌పై ఉన్న ద్వేషంతో రైతులను ఎండ గడుతున్నారని ధ్వజమెత్తారు.

# రాష్ట్రంలో బీహార్ తరహా పరిస్థితులు

**పూర్తిగా దిగజారిన శాంతిభద్రతలు**

**రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది.**

**రాప్తాడులోలింగమ్మ కుటుంబానికి జగన్ పరామర్శ**

అనంపతురం,:రాష్ట్రంలో బీహార్ తరహా పరిస్థితులు కనిపిస్తున్నాయని వైసీపీ అధినేత వైఎస్ జగన్ సంచనల ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు, శాంతిభద్రతలు దిగజారా యి.. మొత్తం రెడ్‌బుక్ పరిపాలన నడుస్తోందని మండిపడ్డారు. చంద్రబాబు ఎంత భయపెట్టినా.. ప్రలోభాలు పెట్టినా ఎంపీపీ ఎన్నికల్లో వైసీపీ గెలిచింది.. అయితే, వైసీపీ గెలిచినచోట్ల చంద్రబాబు హింసను ప్రోత్సహిస్తున్నా రని ఆరోపించారు.రాప్తాడు నియోజకవర్గం పాపిరెడ్డిపల్లికి వెళ్లిన

మిగతా 2లో





## మమతా బెనర్జీకి సుప్రీంలో ఊరట

**టీచర్ పోస్టుల సిబిఐ విచారణ అవసరం లేదని వెల్లడి**



## తెలంగాణలో రాగల మూడురోజుల పాటు వర్షాలు

**హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక**

## పటేల్ సిద్ధాంతానికి..ఆర్ఎస్ భావజాలం
# వ్యతిరేకం

**జాతీయ నేతలపై బిజెపి, ఆర్ఎస్ఎస్‌ల కుట్రలు**

**మతపరమైన విభజనతో సమస్యలు పక్కదారి**

**పటేల్, నెహ్రూ సాన్నిహిత్యం గురించి వారికేం తెలుసు**

**కాంగ్రెస్ కార్యవర్గ భేటీలో ఖర్గే అధ్యక్షోపన్యాసం**



బిజెపి, ఆర్ఎస్ఎస్ జాతీయ హీరోలకు వ్యతిరేకంగా 'పక్కా కుట్ర' సాగించాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మంగళవారం ఆరోపించారు. అహ్మదాబాద్‌లోని సర్దార్ పటేల్ మెమోరియల్‌లో విస్తృత కాంగ్రెస్ కార్యవర్గం (సిడబ్లుసి) సమావేశంలో ఖర్గే ప్రారంభోపన్యాసం చేస్తూ, ఇప్పుడు మతపరమైన విభజనకు పాల్పడడం ద్వారా దేశంలోని మౌలిక సమస్యల నుంచి దృష్టి మళ్లిస్తున్నారని ఆరోపించారు.

# అమల్లోకి వచ్చిన వక్ఫ్ సవరణ చట్టం

**నోటిఫికేషన్ విడుదల చేసిన ప్రభుత్వం**




**న్యూఢిల్లీ:** వక్ఫ్ చట్టానికి రాజముద్ర పడింది. వెంటనే చట్టం అమల్లోకి వచ్చింది. పార్లమెంటులో గత వారం ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం ఏప్రిల్ 8 నుంచి అమల్లోకి వచ్చింది. ఈ మేరకు ప్రభుత్వం మంగళవారంనాడు ఒక నోటిఫికేషన్ విడుదల చేసింది. తక్షణం ఈ చట్టం అమల్లోకి వచ్చినట్టు మైనారిటీ-వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆ నోటిఫికేషన్‌లో పేర్కొంది. గత వారంలో పార్లమెంటు-ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ బిల్లు-2025పై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏప్రిల్ 5న సంతకం చేశారు. దాంతో వక్ఫ్ బిల్లు చట్టరూపం దాల్చింది. వక్ఫ్ బిల్లుపై లోక్‌సభలో, రాజ్యసభల్లో చర్చ అనంతరం ఏప్రిల్ 4న ఓటింగ్ జరగడంతో రెండు సభల్లోనూ బిల్లు నెగ్గింది. లోక్‌సభలో 288-232, రాజ్యసభలో 128-95 ఓట్ల తేడాతో బిల్లు గట్టెక్కింది. తరవాత రాష్ట్రపతి ఆమోదంతో చట్టంగా మారింది.

# పటేల్ సిద్ధాంతానికి.. ఆర్ఎస్ భావజాలం వ్యతిరేకం

అహ్మదాబాద్: సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ సిద్ధాంతం ఆర్ఎస్ఎస్ భావజాలానికి భిన్నమైనదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్పష్టం చేశారు. స్వాతంత్ర్యోద్యమంలో 'ఏమాత్రం పాత్ర లేని' సంస్థ పటేల్ వారసత్వం గురించి చెప్పుకోవడం హాస్యాస్పదం అని ఖర్గే అన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ జాతీయ హీరోలకు వ్యతిరేకంగా 'పక్కా కుట్ర' సాగించాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మంగళవారం ఆరోపించారు. అహ్మదాబాద్‌లోని సర్దార్ పటేల్ మెమోరియల్‌లో విస్తృత కాంగ్రెస్ కార్యవర్గం (సిడబ్లుసి) సమావేశంలో ఖర్గే ప్రారంభోపన్యాసం చేస్తూ, ఇప్పుడు మతపరమైన విభజనకు పాల్పడడం ద్వారా దేశంలోని మౌలిక సమస్యల నుంచి దృష్టి మళ్లిస్తున్నారని ఆరోపించారు. నెహ్రూ-పటేల్ మధ్య నిత్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగేవి. అన్ని విషయాలపై నెహ్రూ ఆయన సలహాలు తీసుకునే వారు. పటేల్ అంటే ఆయనకు అమితమైన గౌరవం. ఏదైనా సలహా తీసుకోవాల్సి వస్తే స్వయంగా నెహ్రూనే పటేల్ ఇంటికి వెళ్లేవారు. పటేల్ సౌలభ్యం దృష్టి ఉంచుకుని సీడబ్ల్యూసీ సమావేశాలు ఆయన ఇంట్లోనే నిర్వహించేవారు. అలాంటి గొప్ప నాయకులపై భాజపా- ఆర్ఎస్ఎస్ కలిసి కుట్ర చేస్తున్నాయని ఖర్గే ఆరోపించారు. మరొక వైపు స్వల్ప జనాధిపత్యం దేశ వనరులను గుప్పిటలోకి తీసుకోవడం ద్వారా ప్రభుత్వాన్ని నియంత్రించే పథంలో సాగుతోందని ఆయన పేర్కొన్నారు. సర్దార్ పటేల్‌ను ఖర్గే ఉటంకిస్తూ, సంస్థాగత బలం ప్రధానమైనదేనని, సంస్థ లేకుండా కేవలం సంఖ్యాబలం అర్థరహితం అని అన్నారు. గత అనేక సంవత్సరాలుగా జాతీయ హీరోలు పలువురి విషయమై పక్కా కుట్ర సాగిస్తున్నారని ఆయన ఆరోపించారు. 'గడచిన 140 సంవత్సరాలుగా దేశానికి సేవ చేసిన, దేశం కోసం పోరాడిన మహోన్నత చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఒక వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. తమ విజయాలుగా చూపేందుకు ఏమీ లేనివారే ఈ పని చేస్తున్నారని ఖర్గే విమర్శించారు. బిజెపి, ఆర్ఎస్ఎస్‌పై ఖర్గే విరుచుకుపడుతూ, స్వాతంత్ర్యోద్యమంలో తమ కృషిగా చూసేందుకు వారికి ఏమీ లేదని ఆయన అన్నారు. సర్దార్ పటేల్, పండిత్ నెహ్రూ మధ్య సంబంధాన్ని ఆ దిగ్గజాలకు ఒకరంటే ఒకరికి పడదనేలా చూపేందుకు అవి కుట్ర పన్నాయి. వారు ఒక నాణానికి రెండు వైపుల వారనేది వాస్తవం. వారి మధ్య సుహృద్భావపూర్వక సంబంధాలు ఉన్నాయనేందుకు దాఖలాలుగా అనేక ఘటనలు, పత్రాలు ఉన్నాయని ఖర్గే స్పష్టం చేశారు. 'వారిద్దరి మధ్య దాదాపు రోజూ ఉత్తరప్రత్యుత్తరాలు సాగుతుండేవి. నెహ్రూజీ అన్ని విషయాలపై ఆయన సలహా తీసుకుంటుండేవారు. పటేల్ సాహెబ్ అంటే నెహ్రూజీకి అపార గౌరవం ఉంది. బాబా సాహెబ్ అంబేద్కర్‌ను రాజ్యాంగ సభ సభ్యునిగా చేయడంలో మహాత్మా గాంధీ, సర్దార్ పటేల్ ముఖ్య పాత్ర పోషించారని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మద్దతు లేకపోతే రాజ్యాంగం రచన జరిగి ఉండేదే కాదని 1949 నవంబర్ 25న రాజ్యాంగ సభలో తన చివరి ప్రసంగంలో అంబేద్కర్ స్వయంగా చెప్పారని ఖర్గే గుర్తు చేశారు. 'రాజ్యాంగ రూపకల్పన జరిగినప్పుడు గాంధీజీని, పండిత్ నెహ్రూను, డాక్టర్ అంబేద్కర్‌ను కాంగ్రెస్‌ను ఆర్ఎస్ఎస్ తీవ్రంగా విమర్శించిందని గుర్తు చేశారు. వారు రామ్‌లీలా మైదాన్‌లో రాజ్యాంగం, ఆ నేతల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. రాజ్యాంగానికి మనువాద లక్షాలు స్ఫూర్తి కాదని కూడా వారు అన్నారని ఖర్గే ఆరోపించారు. గాంధీ, బాబా సాహెబ్ విగ్రహాలను పార్లమెంట్ ప్రాంగణంలో నుంచి తొలగించి, ఒక మూలన పెట్టడం ద్వారా మోడీ ప్రభుత్వం వారిని అవమానించిందని ఆయన ఆరోపించారు. రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నిర్మాతలను కాంగ్రెస్ గౌరవిస్తుంటుందని, దానిని ఎలా రక్షించాలో పార్టీకి తెలుసునని ఖర్గే స్పష్టం చేశారు. గాంధీతో సంబంధం ఉన్న సంస్థలను బిజెపి, సంఘ్ పరివార్ వ్యక్తులు స్వాధీనం చేసుకుని, వాటిని ఆయన సైద్ధాంతిక ప్రత్యర్థులకు అప్పగిస్తున్నట్లు కూడా ఖర్గే ఆరోపించారు.

దేశంలో మతపరమైన విభజనలకు ప్రయత్నిస్తున్నారు. భారత్‌లోని ప్రాథమిక సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లిస్తున్నారని ఖర్గే ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ 140 ఏళ్లుగా దేశ సేవలో నిమగ్నమై ఉంది. స్వాతంత్ర్య సమరంలో ఎంతో పోరాడింది. అలాంటి పార్టీకి ప్రస్తుతం దేశంలో వ్యతిరేక పరిస్థితులను సృష్టిస్తున్నారు. మన పార్టీని అంతం చేయాలని చూస్తున్నారు. స్వతంత్ర దేశం కోసం ఏమీ సాధించని వారే ఇదంతా చేస్తున్నారని మండిపడ్డారు. ఈ సమావేశంలో సోనియా, రాహుల్, కెసి వేణుగోపాల్,దిగ్విజయ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# మమతా బెనర్జీకి సుప్రీంలో ఊరట

న్యూఢిల్లీ: మమతా బెనర్జీ నేతృత్వంలోని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో స్వల్ప ఊరటనిచ్చింది. ఉపాధ్యాయ నియామక కుంభకోణం కేసులో సీబీఐ దర్యాప్తు కోసం హైకోర్టు ఆదేశాలు ఇచ్చిన కొన్నింటిని సుప్రీంకోర్టు పక్కన పెట్టింది. అదనపు టీచర్ పోస్టుల సృష్టి కోసం బెంగాల్ కేబినెట్ తీసుకున్న నిర్ణయంలో సీబీఐ దర్యాప్తు అవసరం లేదని పేర్కొంది. నిపుణుల కమిటీతో చర్చలు జరిపిన తర్వాత విద్యాశాఖ అదనపు పోస్టులను సృష్టించిందని.. ఇందుకు గవర్నర్ ఆమోదం లభించిందని పేర్కొంది. అప్పుడు ఇందులో న్యాయపరమైన జోక్యం అవసరం లేదని సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం అభిప్రాయపడింది. 25,753 మంది ఉపాధ్యాయులు, ఉద్యోగుల నియామకానికి సంబంధించిన ఇతర అంశాలు, ఆరోపణలపై దర్యాప్తు కొనసాగుతుందని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్రభుత్వ ప్రాయోజిత, ఎయిడెడ్ పాఠశాలల్లో 9 నుంచి 12 తరగతులకు ఉపాధ్యాయులతో పాటు- గ్రూప్ సీ, గ్రూప్ డీ స్టాఫ్ సిబ్బంది నియామకాల కోసం 2016లో బెంగాల్ సర్కారు రాష్ట్ర స్థాయి సెలక్షన్ పరీక్ష నిర్వహించింది. అయితే, 24,650 ఖాళీల భర్తీ కోసం చేపట్టిన ఈ రిక్రూట్‌మెంట్ పరీక్షకు 23 లక్షల మందికిపైగా హాజరయ్యారు. అనంతరం ఇందులో ఎంపిక పక్రియ చేపట్టి 25,753 మందికి అపాయింట్ మెంట్ లెటర్లు సైతం అందించారు. ఖాళీల ఉన్న సంఖ్య కంటే ఎక్కువ మందిని నియమించడం పై వివాదం చెలరేగింది. ఉద్దేశపూర్వకంగానే అదనపు పోస్టులను సృష్టించి అక్రమంగా నియామకాలు చేపట్టారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ వ్యవహారంపై విచారణ జరిపిన కలకత్తా హైకోర్టు 2016 నాటి ఆ నియామక పక్రియ చెల్లదంటూ తీర్పును వెలువరించింది. ఈ కేసులో అధికారుల పాత్ర, అవకతవకలపై దర్యాప్తు చేయాలని సీబీఐని ఆదేశించింది. దీనిపై బెంగాల్ సర్కారు సుప్రీంకోర్టును ఆశ్రయించింది. గతంలో విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. సీబీఐ దర్యాప్తుపై స్టే విధించింది. అయితే, ఇప్పటికే 25,753 మంది టీ-చర్ల నియామకాలు చెల్లవని సుప్రీంకోర్టు ఇటీ-వల తీర్పును వెలువరించిన విషయం తెలిసిందే.

## తెలంగాణలో రాగల మూడురోజుల పాటు వర్షాలు

హైదరాబాద్: తెలంగాణలో రాగల మూడురోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నైరుతి, ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయువ్య దిశగా కదిలి.. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడన ప్రాంతం ఉందని తెలిపింది. దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం మధ్య ట్రోపోఆవరణం వరకు విస్తరించి ఉందని, ఈ అల్పపీడనం వచ్చే 24 గంటల్లో పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉత్తర వాయువ్య దిశగా కదిలే అవకాశం ఉందని చెప్పింది. తర్వాత దిశను మార్చుకొని ఉత్తర-ఈశాన్య దిశగా తిరిగి.. రాగల 24గంటల్లో మధ్య బంగాళాఖాతంలో క్రమంగా బలహీనంగా పడే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. ఈ క్రమంలో మంగళవారం ములుగు, కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. బుధవారం భూపాపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో వానలు పడుతాయని చెప్పింది. 11న ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ, సిద్దిపేటతో పాటు- పలు జిల్లాల్లో ఉరుములు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని తెలిపింది. ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

# శరవేగంగా భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు

సంతృప్తిగా ఉన్నాయని అన్నారు. గత ప్రభుత్వ విధానాల వల్ల ఇప్పుడు సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. తిరుమల వెంకటేశ్వర స్వామివారి ఆలయంపై ఇటీవల

ఎగిరిన విమానాలు తమ శాఖకకు చెందినవి కాదని.. ఆ విమానాలు రక్షణ శాఖకు చెందినవన్నారు. వారితో సంప్రదించి మరోసారి ఆలా జరగకుండా చేస్తామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

కాగా.. భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు శరవేగంగా సాగుతున్నాయి. భోగాపురం ఎయిర్‌పోర్టుకు అల్లూరి సీతారామరాజు అని నామాకరణం చేశారు. జీఎమ్మార్ సంస్థ మొదటి విడత కింద రూ.4,650 కోట్లతో భోగాపురం విమానాశ్రయ పనులు చేపట్టింది. 2026 జూన్ నాటికి పూర్తి చేస్తామని ఆ సంస్థ ప్రకటించినప్పటికీ జనవరి నాటికే పూర్తి చేయించాలన్ దృఢనిశ్చయంతో ఉంది ప్రభుత్వం. మొత్తం 2203 ఎకరాల్లో భోగాపురం పనులు చేపట్టాగా.. అదనంగా మరో 500 ఎకరాల భూమిని కేటాయించాలని ప్రభుత్వాన్ని జీఎంఆర్ కోరగా అందుకు సర్కార్ అంగీకారం తెలిపింది.



భోగాపురం ఎయిర్‌పోర్టు అందుబాటు-లోకి వస్తే రాష్ట్ర అభివృద్ధికి ఎంతగా ఉపయోగపడుతుందనేది ప్రభుత్వ ఆలోచన. ఈ ఎయిర్‌పోర్టు ఉత్తరాంధ్ర అభివృద్ధిగా ఊతంగా నిలువనుంది. అలాగే విమానాశ్రయం రహదారి కోసం భోగాపురం మండలంలోని నాలుగు గ్రామాల పరిధిలో 60.8 ఎకరాలను సేకరించారు. ఎన్‌హెచ్ 16 నుంచి విమానాశ్రయం వరకు అనుసంధాన రహదారిని నిర్మించనున్నారు.

# రాష్ట్రంలో బీహార్ తరహా పరిస్థితులు

మాజీ సీఎం వైఎస్ జగన్.. ఇటీవల హత్యకు గురైన వైసీపీ నేత కురుబ లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించారు.. అసలు ఏం జరిగింది.. ఎంత మంది వచ్చారు.. ఎవరెవరిపై దాడి చేశారు.. లాంటి విషయాలపై ఆరా తీశారు.. లింగమయ్య కుటుంబాన్ని ఓదార్చారు.. పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని లింగమయ్య కుటుంబానికి భరోసా ఇచ్చారు.. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ సర్కార్‌పై సంచలన ఆరోపణలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ అడుగడుగునా దౌర్జన్యాలకు పాల్పడ్డారు.. రాప్తాడులో జరిగిన ఘటన బాధాకరం అన్నారు. రాష్ట్రంలో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో ప్రతి ఒక్కరూ ఆలోచించుకోవాలని సూచించారు.. అయితే, చంద్రబాబు ఎంత భయపెట్టినా, ప్రలోభాలు పెట్టినా ఎంపీపీ ఎన్నికల్లో వైసీపీ గెలిచిందని తెలిపారు.. ఏపీలో ఎక్కడా శాంతి భద్రతలు లేవు.. ఎన్నికలు జరిగిన 57 స్థానాల్లో టీడీపీకి బలం లేదు.. అయితే, చంద్రబాబు ఎన్ని ప్రలోభాలు పెట్టినా 39 స్థానాల్లో వైసీపీ గెలుపొందిందన్నారు.. టీడీపీకి అనుకూలంగా లేదని 7 చోట్ల ఎన్నికలు వాయిదా వేయించారని ఫైర్ అయ్యారు.. రామగిరిలో తొమ్మిది ఎంపీటీసీ స్థానాలను వైసీపీ గెలిచింది.. అయినా.. టీడీపీ నేతలు ఎంపీపీ కోసం ప్రయత్నించి విఫలం అయ్యారన్నారు.. ఈ ఘటన తర్వాత 20 మంది దాడి చేసి లింగమయ్యను హత్య చేశారని ఆవేదన వెలిబుచ్చారు..



లింగమయ్య హత్య కేసులో కేవలం ఇద్దరిపైనే కేసులు పెట్టారు.. మరి, ఎస్ఐ సుధాకర్‌పై ఎందుకు చర్యలు తీసుకోరని నిలదీశారు.. లింగమయ్య భార్యతో బలవంతంగా వేలిముద్ర తీసుకుని కేసును బిల్డప్ చేశారు.. అసలు నిందితుల్ని వదిలేసి తూతూ మంత్రంగా ఇద్దరిపై కేసులు నమోదు చేశారని మండిపడ్డారు వైఎస్ జగన్.. పోలీసులే ఇష్టం వచ్చిన స్టేట్‌మొత్తం రాసుకొని.. చదువురాని లింగమయ్య భార్యతో వేలిముద్ర తీసుకున్నారని విమర్శించారు.. బేస్ బాల్ బ్యాట్‌తో కొట్టి చంపారు.. ఈ విషయాన్ని పోలీసులు ఎక్కడా ప్రస్తావించలేదు.. చిన్న కర్రలతో కొట్టారని.. కేసును

తప్పుదారి పట్టించేలా రాశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.. సాక్షులను కూడా నిందితులకు సంబంధించిన వారిని తీసుకోవడం దారుణమైన విషయం అన్నారు.

# తమిళనాడు గవర్నర్ తీరుపై సుప్రీం ఆగ్రహం

బిల్లులు తొక్కి పెట్టడం పట్ల తీవ్ర అసహనం
బిల్లులన్నీ ఆమోదం పొందినట్లుగా ప్రకటన
తమిళనాడు ప్రభుత్వానికి పెద్ద ఊరట

న్యూఢిల్లీ: తమిళనాడు శాసనసభ పంపిన పది బిల్లులను గవర్నర్ రిజర్వ్‌లో పెట్టుకోవడం అక్రమం అని, న్యాయ వ్యతిరేకమైందని, అందుకే ఆ చర్యలను పక్కన పెడుతున్నామని, ఆ బిల్లులను గవర్నర్‌కు సమర్పించిన నాటి నుంచి వాటికి క్లియరెన్స్ దక్కినట్లు సుప్రీంకోర్టు ప్రకటించింది. తమ బిల్లులకు గవర్నర్ అనుమతి ఇవ్వడం లేదని తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన పిటీషన్‌పై కోర్టు తాజా ఆదేశాలు జారీ చేసింది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో గవర్నర్ల చాలా చురుకుగా పనిచేయాలని కోర్టు పేర్కొన్నది. ఓ స్నేహితుడిగా, మార్గదర్శిగా, తత్వవేత్తగా గవర్నర్ పనిచేయాలని కోర్టు సూచించింది. రాజకీయ ప్రేరణతో ఆయన పనిచేయరాదు



అని ధర్మాసనం తెలిపింది. సమస్యలు పరిష్కరించడంలో గవర్నర్ ఓ దూతలా ఉండాలని, ఓ ఉత్ప్రేరకంగా పనిచేయాలని కోర్టు చెప్పింది. రాజ్యాంగ విలువల్ని గవర్నర్లు రక్షించాలని 2020 నుంచి 2023 వరకు సుమారు 12 బిల్లలను తమిళనాడు అసెంబ్లీ.. గవర్నర్ అనుమతి కోసం పంపింది. కానీ గవర్నర్ ఆ బిల్లులను నిరవధికంగా వాయిదా వేశారు. దీంతో ఆ బిల్లుల అనుమతి కోరుతూ తమిళనాడు సర్కారు సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే 2023 నవంబర్‌లో రెండు బిల్లులను రాష్ట్రపతి ఆమోదం కోసం పంపగా, మరో 10 బిల్లులు గవర్నర్ వద్దే ఉండిపోయాయి. అయితే కొన్ని రోజుల వ్యవధిల్లో మళ్లీ ఆ పది బిల్లులను రాష్ట్ర శాసనసభలో పాస్ చేయించారు. రాజ్యాంగంలోని

ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్ అనుమతి కోరుతున్నట్లు- తమిళనాడు సర్కారు తన పిటీషన్‌లో సుప్రీంకు తెలిపింది.

Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

## సంపాదకీయం

## అప్పులతో ఎంతకామిా పాలన !

ఉచిత పథకాలతో ఆర్థిక పరిస్థితి ఎలా దెబ్బతిందో చూస్తున్న మనం..ఇంకా అలాంటి వాటి కోసం కక్కుర్తి పడుతున్న రాజకీయనేతల కారణంగా అభివృద్ధి కుంటుపడుతోంది. ఇకపోతే ప్రతిదానికి కేంద్రాన్ని దేబురించే పరిస్థితి పోవాలి. ఆదాయం ఉన్నమేరకు ప్రణాళికలు ఉండాలి. అప్పులు చేసి, ఉచిత పథకాలను కొనసాగించే దౌర్భాగ్యం సరికాదు. సొంతంగా రాష్ట్రాలను అభివృద్ధి చేసి, ఆదాయాలను సంపాదించి పెట్టేలా చేయాలి. ఉమ్మడి ఎపి నుంచి విడివడ్డ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఇప్పుడు ఆర్థికంగా అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నాయి. లక్షల కోట్లు అప్పులు చేసినా ప్రజల సమస్యలు తీరలేదు. అయినా పాలకుల్లో మార్పు కానరావడం లేదు. ఉచిత పథకాలు వద్దని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పదేపదే హెచ్చరిస్తూనే ఉన్నారు. అయినా పాలకులు పట్టించు కోవడం లేదు. కిలో రూపాయికే సన్నబియ్యం గురించి తెలంగాణ కాంగ్రెస్ పాలకులు గొప్పలు చెబుతున్నారు. ఎప్పుడో 40 ఏళ్ల క్రితం నాటి సిఎం ఎన్టీఆర్ ప్రవేశ కిలో రెండురూపాయల బియ్యం పథకాన్ని ఓటుబ్యాంక్ రాజకీయాలకు ఉపయోగించు కుంటున్నారు. దీంట్లో జరుగుతున్న దుబారా పట్టించుకోవడం లేదు. అభివృద్ధిచేయడం ద్వారా సంపద సృష్టించి ప్రజలను స్వయం సమృద్ధిగా బతికేలా చేయాల్సిన నేతలు ప్రభుత్వ ఖాజానాను కొల్లగొట్టి దోచిపెడుతున్నారు. డబ్బుల పందేరం వల్ల అభివృద్ధి ఆగిపోయి..రాష్ట్రం దివాళా తీస్తున్నా పట్టించుకోని నేతల కారణంగా అన్ని రంగాల్లో వైఫల్యాలను చూస్తున్నాం. ప్రజలకు మేలు చేసే పనులు చేసి ప్రజల మనస్సులో చిరస్థాయిగా నిలవాల్సిన నేతలు పథకాల పేరుతో ప్రజలను ఓటు బ్యాంకుగా తయారు చేసుకుంటున్నారు. ఈ పందేరం అభివృద్ధి పనులపై ఖర్చు పెట్టి ఉంటే ఆయా రంగాలు పురోగగమించేవి. కనీస మౌళిక వసతులు సాగు, తాగునీరు. రోడ్లు, డ్రైనేజీలు, స్కూళ్లు, ఆస్పత్రులపై ఖర్చు పెట్టడం లేదు. వీటికి కేటాయింపులు కూడా తక్కువే. కేవలం పెన్షన్లు, ఉచితబియ్యం ఇవే ఇప్పుడు ప్రధాన ఎజెండాగా అమలవుతున్నాయి. జగన్ హయాంలో బటన్ నొక్కుడుతో రాష్ట్ర ఖజానాను దివాళా తీయించారు. విశాఖలో ఆకశ హర్మ్యాల లాంటి భవంతులను కట్టుకున్నారు. తెలంగాణలో కెసిఆర్ హయాంలో కూడా కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులకు డబ్బులు వృధా చేశారు. అప్పనంగా డబ్బులు వెనకేసుకున్నారని ఆరోపిస్తున్న ప్రస్తుత పాలకులు వీటిపై నిజాయితీగా విచారణ జరిపించి, శిక్ష పడేలా చేయలేక పోతున్నారు. పారిశ్రామిక అభివృద్ధి చేసివుంటే కనీసం నిరుద్యోగం తీరేది. ఉత్పాదక రంగం అభివృద్ధి చెందేది. తన ఓటు బ్యాంకు కోసం పాలకులు రాష్ట్రాలను అప్పుల కుప్పగా చేస్తున్న తీరు దారుణం కాక మరోటికాదు. ఎన్ని కుటుంబాలకు నగగదు బదిలీ చేశామన్నది కాదు. ఎంతగా అభివృద్ధి సాధించామన్న లెక్కలు తీయాలి. ఇకపోతే పరిశ్రమలకు ప్రాణాధానం విద్యుత్. వేసవి వచ్చే వరకు ఎంత వినియోగం ఉంటుందో లెక్కలు వేయలేక పోతున్నారు. అవసరాలకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి పెంచుకోవడం లేదా..ఉత్పత్తి ఉన్న ప్రాంతాల నుంచి కొనుగోలు చేయడం లాంటి దీర్ఘకాలిక ప్రణాళికలు లేకపోవడం అసమర్థతకు నిదర్శనం. నిజానికి విద్యుత్ ఉంటేనే అడుగు ముందుకు పడే రోజుల్లో ఉత్పత్తిపై వ్యూహం లేకపోవడం దారుణం. కరెంట్‌పై ఖర్చు అన్నది ఉత్పత్తికి, ఉపాధికి బాట వేస్తుందని గుర్తించడం లేదు. కేంద్రంలోని మోడీ కూడా దీనిని పట్టించు కోవడం లేదు. ఇప్పటికే పెంచిన విద్యుత్ ఛార్జీలతో కరెంట్ బిల్లులు ప్రజలకు వాతలు పెడుతున్నాయి. భారీగా పెరిగిన చార్జ్జీలతో గృహ వినియోగదారులకు షాక్ తగులుతోంది. ఇకపోతే బహుళ జాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూసారంఏటేటా తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. దీనికి తాజా ఉదాహరణ కంది, మిర్చి పంటలే. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందిం చాలి. ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. వంటనూనెల మిల్లలును దేశీయంగా రూపొదించి, మన నూనెలను మనమే వాడగలిగేలా చేయాల్సిఉంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్న ప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుబడి తక్షణం ఆగిపోవాలని అన్నారు. అప్పుడు మన అసవరాలకు అనగుణంగా పంటల విధానం వస్తుందని అన్నారు. దేశీయంగా ఉపాధి అవకాశాలు పెంచుకుంటూ.. ఉత్పత్తి రంగాలకు ఊతమిచ్చేలా సాగాల్సి ఉంది. అందుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను పెంచుకోవాల్సి ఉంది. ప్రతిదానికి కేంద్రంపై చేయిసాచకుండా సొంతంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. ఆదాయం ఉన్న మేరకు ప్రణాళికలు ఉండాలి. అంతే తప్ప రాజకీయాల కోసం పాలన చేయడం సరికాదు.

## ట్రంప్ తీరుపై సర్వత్రా నిరసనలు

**వాషింగ్టన్:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధానాలపై విదేశాల్లోనే కాదు.స్వదేశంలోనూ తీవ్రవిమర్శలు వస్తున్నాయి. ఇప్పటికే అమెరికాలో పలు నగరాల్లో ప్రజలు వీధుల్లోకి వచ్చి ప్రదర్శనలు చేసారు. ట్రంప్ తీరుతో దేశీయ ఆర్థిక రంగం కుదేలవుతుందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. అలాగే ప్రపంచ దేశాలపై ప్రకటించిన ప్రతీకార సుంకాల ప్రభావంతో దేశంలో ద్రవ్యోల్బణం పెరగడంతోపాటు.. ఆర్థిక మాంద్యం వచ్చే ప్రమాదం ఉందని విమర్శలు చెలరేగాయి. భారీగా అసంబద్ధమైన టారిఫ్‌లను విధించి.. ప్రపంచం మొత్తంపై ఆర్థికయుద్ధం ప్రకటించారు. వాణిజ్య భాగస్వామిగా, మార్కెట్‌గా, పెట్టుబడులకు అనుకూలంగా మన దేశంపై ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీసేలా ముందుకువెళుతున్నారని విమర్శలు వస్తున్నాయి. టారిఫ్‌ల పాలసీ పెట్టుబడులు ఆపేలా, వినియోగదారులు వ్యయాలు నిలిపేసేలా, అమెరికా ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఇవి సాగుతున్నాయని అక్మెన్ అభిప్రాయపడ్డారు.ఇవి పెడదారి పట్టకుండా చూసుకోవాల్సి ఉంది. ఆర్థికమాంద్యం ప్రమాదం ఉందని జేపీ మోర్గాన్ సీఈవో జెమి డిమోన్ తాజాగా అభిప్రాయపడ్డారు. ఆయన వాటాదారులకు విడుదల చేసిన వార్షిక లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. భారత్ వంటి దేశాలను తన దారిలోకి తెచ్చుకొనేకంటే.. వాటితో సన్నిహిత సంబంధాలను పెంచుకోవాలని ఆయన సూచించారు. ఇక భారత్ వంటి నాన్ అలైన్ దేశాల విషయంలో అమెరికానే స్నేహహస్తం చాచి సన్నిహిత సంబంధాలు ఏర్పర్చుకోవాలన్నారు. కీలక వాణిజ్య భాగస్వాములతో లోతైన వాణిజ్య సంబంధాలు కలిగి ఆర్థిక, భౌగోళిక రాజకీయ పరంగా మంచింది. అమెరికా కూటమిలో భాగస్వాములు కాకుండా ఉన్న నాన్ అలైన్ దేశాలైన భారత్, బ్రెజిల్ వంటి వాటితో సన్నిహితంగా ఉండాలి. వారికి వాణిజ్యం, పెట్టుబడుల్లో అమెరికా స్నేహహస్తం అందించాలని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో విధించిన టారిఫ్‌లు ద్రవ్యోల్బణాన్ని పెంచొచ్చు. అది ఆర్థికమాంద్యానికి దారితీయడానికి చాలా అవకాశాలున్నాయి. ఆర్థిక వ్యవస్థ చెప్పుకోదగ్గ స్థాయిలో కుదుపులకు లోనవుతుంది. ఇందులో పన్ను సంస్కరణలు, డీ

రెగ్యులేషన్లకు దారితీయడం సానుకూల అంశాలైతే.. పన్ను, వాణిజ్యయుద్ధం, ఏమాత్రం తగ్గుముఖం పట్టని ద్యవ్రోల్బణం, ఆర్థిక లోటు-, ఆస్తుల విలువల గణనీయంగా పెరగడం, అస్థిరత వంటివి ప్రతికూలాంశాలుగా ఆయన విశ్లేషించారు. పన్నుల పెంపు వల్ల దిగుమతి చేసుకొనే వస్తువులే కాదు.. దేశీయంగా తయారైన వాటి ధరలు కూడా పెరుగుతాయన్నారు. ఇవి స్వల్పకాలం కనపడతాయి. ముఖ్యంగా దేశీయ ఉత్పత్తుల ఇన్‌పుట్ ధరలు, డిమాండ్ రెండూ పెరుగుతాయని వెల్లడించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు అతిపెద్ద మద్దతుదారుగా నిలిచిన సంపన్నుడు బిల్ అక్మెన్ కూడా టారిఫ్‌లను తప్పుపట్టారు. ట్రంప్ విధానాలు వాణిజ్య భాగస్వామిగా అమెరికాపై మిత్ర దేశాలకు ఉన్న నమ్మకాన్ని ఇవి దెబ్బతీస్తాయన్నారు. దీనికి ట్రంప్ కార్యవర్గం టారిఫ్‌లను గణించడానికి ఎంచుకొన్న మార్గం కూడా తప్పని వెల్లడించారు. తప్పుడు లెక్కల కారణంగా ప్రపంచ ఆర్థికవ్యవస్థను కిందకు లాగుతున్నారని మండిపడ్డారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వ్యాపార దిగ్గజాల విశ్వాసాన్ని ట్రంప్ కోల్పోయారు. ఆయన్ను నమ్మిన దేశం, ప్రజలు తీవ్రమైన ప్రతికూల ప్రభావాన్ని ఎదుర్కొంటారు.

## వైద్యశాల సిబ్బందిపై ఎమ్మెల్యే ఆగ్రహం..గిత్త

### స్టాప్ సిబ్బంది బాధ్యతగా పనిచేయాలి

### మెరుగైన వైద్య సేవలు అందించాలి..

### ఎమ్మెల్యేలు సన్మానించిన వైద్య సిబ్బంది

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి ఏప్రిల్ 8 -**





: గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మెరుగైన వైద్య సేవలు అందించాలని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య వైద్య సిబ్బందికి సూచించారు . మంగళవారం మండల పరిధిలోని బ్రాహ్మణ కొట్కూరు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు . ముందుగా ఎమ్మెల్యే గిత్తకు వైద్యశాల సిబ్బంది మరియు టిడిపి నాయకులు గ్రామ సర్పంచ్ పూలమాలవేసి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు . ఈ సందర్భంగా వైద్యశాల సిబ్బంది మినిట్స్ పుస్తకంలో వైద్యశాలకు సంబంధించిన పరికరాలు మెడిసిన్ తదితర వాటిపై చదివి వినిపించారు . అనంతరం ఎమ్మెల్యే గిత్త జయ సూర్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆశా వర్కర్లను కోఆర్డినేట్ చేసుకుని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెలివరీలు అధిక శాతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగే విధంగా చూడాల్సిన బాధ్యత మీపై ఉందని సూచించారు . బ్రాహ్మణ కొట్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఒక చరిత్ర ఉందని అంతేగాక వైద్యశాలలో రోజుకు ఎన్ని ఓపిలు జరుగుతున్నాయని వైద్యశాల అధికారులు అడిగి తెలుసుకున్నారు. స్టాఫ్ నర్స్ లు , వైద్యాధికారులతో కలిసి బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు . వైద్యశాలలో పనిచేస్తే స్టాఫ్ నర్స్ లా పనితీరు సరిగా లేదని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు . అనంతరం ఎమ్మెల్యేను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పూల మాల వేసి శాలువతో కప్పి సన్మానించారు. ఈ సమావేశంలో వైద్యాధికారి సరిత, సిహెచ్ఓ నాగేశ్వరి , హోమియోపతి వైద్యాధికారిణి మాధవి, ఫార్మాసిస్ట్ ప్రవీణ్ కుమార్, గ్రామ టిడిపి నాయకులు కేశవరెడ్డి జయరామిరెడ్డి, మద్దూరు హరి సర్వోత్తమ రెడ్డి , మాజీ సర్పంచ్ ఖాలీల్ బేగ్, జయాకర్, అనిల్ పాల్గొన్నారు.

## గృహ దరఖాస్తుదారులు కుల, ఆదాయ పత్రాలు జతపరచాలి..!

### అనుబంధ పట్టాను జతపరచాలి

### హౌసింగ్ ఏఈ అరుణ్ కుమార్

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి ఏప్రిల్ 8**



-: పట్టణ ,గ్రామీణ ప్రాంతాల్లో గృహ నిర్మాణ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు సంబంధిత హౌసింగ్ కార్యాలయంలో కుల ,ఆదాయ, పొజిషన్ సర్టిఫికెట్ లను అధికారులకు అందజేయాలని నందికొట్కూర్ అర్బన్ అండ్ గ్రామీణ గృహ నిర్మాణ శాఖ అధికారి అరుణ్ కుమార్ తెలిపారు. మంగళవారం పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0 పథకం ద్వారా గృహం నిర్మాణం మంజూరుకి దరఖాస్తు చేసిన అర్జీదారులకు తెలియచేయడం ఏమనగా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0 పథకం కింద వెబ్ పోర్టల్

నందు అప్లోడు చేయవలసి ఉంటుందన్నారు. కాబట్టి గృహ నిర్మాణం కోసం దరఖాస్తుల లబ్ధిదారులు తప్పనిసరిగా ఇంటి నిర్మాణ స్థల ధ్రువీకరణ పత్రాలు, కులం మరియు ఆదాయ ధ్రువీకరణ పత్రం అందజేయలని వీటికి సంబంధించి జిల్లా కలెక్టర్, నంద్యాల జిల్లా మరియు ప్రాజెక్టు డైరెక్టర్, గృహ నిర్మాణ సంస్థ, నంద్యాల వారి ఆదేశానుసారం 'ఇంటి నిర్మాణ స్థల ధ్రువీకరణ పత్రాలు ( పి సి ఎస్ ), కుల ధ్రువీకరణ పత్రాలు మరియు ఆదాయ ధ్రువీకరణ పత్రాల కొరకు ఆర్జీదారుల వివరాలను తహశీల్దార్, ఆర్డీవో ఆత్మకూర్ డివిజన్ , మండల అధికారి ఇవ్వడం జరిగింది అన్నారు.కావున సంబంధిత అర్జీదారులందరు తక్షనమే మీ ఇంటి నిర్మాణ స్థల ధ్రువీకరణ పత్రాలు, కుల ధ్రువీకరణ పత్రాలుమరియు ఆదాయ ధ్రువీకరణ పత్రాల కొరకు సంబందిత సచివాలయం వీఆర్వో లేదా మండల తహశీల్దార్ ని సంప్రదించాలని వారు సూచించారు

## ఒంటిమిట్టలో విభిన్నంగా సీతారాముల కళ్యాణోత్సవం

**నేపాల్ ప్రాంతంలోనే మిథిలా నగరంగా ప్రచారం**



కడప: ఒంటిమిట్ట రామాలయంలో భిన్నంగా బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. భద్రాచలంతో పాటు దేశమంతా శ్రీరామనవమి వేడుకలు, కళ్యాణోత్సవాలు జరుగుతాయి. కానీ ఇక్కడ మాత్రం అందుకు భిన్నంగా నిర్వహిస్తారు. ఒంటిమిట్టలో ఈ నెల 11న సీతారాముల కల్యాణత్సవాన్ని పండగ వాతావరణంలో నిర్వహించేందకు ఏర్పాట్లు చేశారు. ఏకశిలానగరిలో శ్రీరామనవమి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 11న తితిదే ఆధ్వర్యంలో నిర్వహించే కల్యాణోత్సవం ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాములోరి పెళ్లి క్రతువులో ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. సీతారాముల కల్యాణోత్సవానికి సీఎం చంద్రబాబు హాజరవుతున్నారు. ఇకపోతే చరిత్రలోకి వెళితే...

రాముడి కథే రామాయణం. కేవలం శ్రీ సీతారాముల చరిత్రే అనుకుంటే పొరపాటే. జీవనవిధాన్ని తెలిపే మాహాకావ్యం. రామాయణంలో ప్రధాన ఘట్టాల్లో సీతారాముల కళ్యాణం ఒకటి. అసలు ఈ కళ్యాణం మొదట ఎక్కడ జరిగింది... కౌశల్యా తనయుడు శ్రీరాముడు అయోధ్యలో జన్మించాడు. సీతమ్మ తల్లి మిథిలానగరంలో జన్మించింది. రాముడి మామగారైన జనకుడు పాలించిన రాజ్యమే మిథిలా నగరం. బీహార్ నుంచి నేపాల్ వరకూ ఈ మిథిలా రాజ్యం విస్తరించి ఉందని చెబుతారు. ఈ రాజ్యాన్ని విదేహ రాజ్యం అని కూడా పిలిచేవారట. ఆ పేరుమీదే సీతాదేవికి వైదేహి అనే పేరువచ్చింది. అప్పట్లో జనకుడు ఉన్న రాజధానే ప్రస్తుతం నేపాల్లో ఉన్న జనక్ పూర్ అని ప్రజల నమ్మకం. సీతాదేవి జన్మించిన ప్రాంతం ఇదేనన్న విషయం కాలక్రమేణా ప్రజలు మర్చిపోయారు. సుర్కిశోర్దాస్ అనే సన్యాసికి 1657లో ఇక్కడ సీతాదేవి విగ్రహాలు లభించడంతో, ఇక్కడి ప్రజలు తమ చరిత్రను తిరిగి గుర్తుచేసుకోవడం మొదలుపెట్టారు. ఆ చరిత్రకు చిహ్నంగా 1910లో వృషభాను అనే నేపాల్ రాణి 'జానకీ మందిర్' పేరుతో ఓ ఆలయాన్ని నిర్మించారు. వేల గజాల విస్తీర్ణంలో, 150 అడుగుల ఎత్తున్న ప్రాకారంతో, పాలరాతి గోడలూ, అద్దాల మేడలతో నిర్మించిన ఈ ఆలయానికి అప్పట్లో తొమ్మిది లక్షల రూపాయలు ఖర్చయిందట. అందుకనే ఈ ఆలయానికి 'నౌ లాఖ్ మందిర్' అన్న పేరు కూడా ఉంది. జానకీమందిర్ నిర్మించిన ప్రాంతంలోనే సీతాదేవి శివ ధనుస్సుని పూజించిందని చెబుతారు. సీతారాముల కళ్యాణం జరిగింది కూడా ఈ స్థలంలోనే అని భక్తుల

విశ్వాసం. అందుకనే జానకీమందిరంలోని నైరుతి దిక్కున పెద్ద వివాహ మండపాన్ని నిర్మించారు. ఏటా మార్గశిర మాసం శుక్ల పంచమి రోజున ఇక్కడ వైభవంగా సీతారామ కళ్యాణం నిర్వహిస్తారు. ఆ రోజే సీతారాముల వివాహం జరిగిందని అక్కడి ప్రజల నమ్మకం. కానీ తెలుగువారు శ్రీరామనవమి రోజునే ఆయన కళ్యాణం నిర్వహించుకోవడం ఇక్కడి ఆనవాయితీగా వస్తోంది. ఈ జనక్ పూర్ కి

18 కిలోమీటర్ల దూరంలో 'ధనుషధామ్'

అనే ప్రాంతం ఉంది. రాముడు విరిచిన శివుని ధనుస్సు ఇక్కడే పడిందని భక్తుల విశ్వాసం. ఇంతకీ చెప్పేదేంటంటే రాముడి కళ్యాణం జరిగిన ప్రదేశమే జనక్ పురి. నేపాల్ వెళ్లినవారిలో శ్రీరామచంద్రుడి భక్తులు ఈ ఆలయాన్ని దర్శించుకుంటారు. గతంలో నేపాల్ పర్యటనకు వెళ్లినప్పుడు ప్రధాని నరేంద్రమోదీ కూడా ఈ ఆలయాన్ని దర్శించుకున్నారు.అప్పుడు ఈ ఆలయం ప్రత్యేకత గురించి పెద్ద చర్చే జరిగింది.

ఉత్తేజిత దినపత్రిక

# చంద్రగిరి అభివృద్ధికి మరో ముందడుగు వేసిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

## గోవింద ధామం నిర్మాణ సాకారంలో ఎమ్మెల్యే పట్టుదల ఎనలేనిది

**చంద్రగిరి మండలంలో హిందూ సంప్రదాయ ప్రకారం అంత్యక్రియలు జరుపుకునేలా ప్రజల సౌకర్యార్థం గోవింద ధామం ఏర్పాటుకు భూమి పూజ చేసిన జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ మరియు ఎంఎల్ఏ పులివర్తి నాని**



**తిరుపతి ,ఉత్తేజిత ప్రతినిధి,ఏప్రిల్ 8:**

చంద్రగిరి మండలంలో హిందూ సంప్రదాయ ప్రకారం అంత్యక్రియలు జరుపుకునేలా ప్రజల సౌకర్యార్థం గోవింద ధామం ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నందుకు ఎంతో సంతోషంగా ఉందని, ఇది ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ మరియు ఎంఎల్ఏ పులివర్తి నాని పేర్కొన్నారు.నేటి మంగళవారం ఉదయం చంద్రగిరి మండలం నందు సంప్రదాయ ప్రకారం అంత్యక్రియలు జరుపుకునేలా ప్రజల సౌకర్యార్థం ఏర్పాటుకు 'గోవింద ధామం' భూమి పూజ కార్యక్రమంలో జిల్లా కల్లెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్ చంద్రగిరి శాసన సభ్యులు పులివర్తి నాని తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .. చంద్రగిరి మండలంలో గతంలో ఎవరైనా మరణిస్తే వారిని స్వర్ణముఖి నది పరిసరాల్లో పూడ్చేవారని, వర్షాకాలంలో అంత్యక్రియలు నిర్వహించడానికి చాలా ఇబ్బంది పడేవారని ఆ ప్రాంత ప్రజలకు హిందూ సాంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించుకోవడానికి ఇబ్బందులు తలెత్తకుండా మన చంద్రగిరి శాసన సభ్యులు శాసనసభలో కూడా ఈ అంశంపై మాట్లాడారని, చంద్రగిరి మండల ప్రజలకు ఇబ్బంది కలగకుండ హిందూ సంప్రదాయ ప్రకారం అంత్యక్రియలు జరుపుకునేలా వారి సౌకర్యార్థం రానున్న వర్షాకాలం లోపు చంద్రగిరి మండలంలో 'గోవింద ధామం' ఏర్పాటు పూర్తి చేయాలని, అందుకు అనుకూలమైన భూమిని చూడవలసినదిగా ఆదేశాల మేరకు సదరు అనువైన భూమిని చూసి నేడు అందులో 'గోవింద ధామం' ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించు కుంటున్నందుకు సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం పలువురు ప్రజలు "గోవింద ధామం " నిర్మాణం కొరకు స్వచ్చందంగా విరాళాల చెక్కులను కలెక్టర్ గారికి అందజేశారు.

ఎంఎల్ఏ మాట్లాడుతూ గోవింద ధామం ఏర్పాటుతో చంద్రగిరి ప్రజలకు ఎంతగానో ఉపయోగకరం అని తెలిపారు. పలువురు ఎంఎల్ఏ కృషిని ప్రశంసించారు. గోవింద ధామం సాకారనికి సహకరించిన అందరికీ, రెవెన్యూ మరియు ఇతర శాఖల వారికి ధన్యవాదాలు తెలిపారు. గోవింద ధామం త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. గోవింద ధామం ఏర్పాటుకు సహకరించిన రెవెన్యూ ఇతర శాఖలకు నా ప్రత్యేక ధన్యవాదాలు గోవింద ధామం పూర్తి కావడానికి సుమారు ఐదు కోట్ల రూపాయలు ఖర్చవుతుందని దీనికి దాతల సహకారం అందించాలని కోరారు. చంద్రగిరి మహాప్రస్థానం సేవా సమితి అకౌంట్ నెంబర్ : 573420110000307. దాతలు పై కనపరిచిన అకౌంట్ నంబర్ ద్వారా గోవింద ధామం అభివృద్ధికి విరాళాలు అందించి సహకరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మిగనూరు నియోజకవర్గంలో గోనెగండ్ల నందవరం గ్రామీణ ప్రాంతాల్లో తీరని వేసవి తాగునీటి కష్టాలపై స్పెషల్ న్యూస్

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు ఏప్రిల్ 8 మంగళవారం ఎమ్మిగనూరు నియోజకవర్గం లో గోనెగండ్ల నందవరం ఎమ్మిగనూరు మండల తదితర గ్రామ ప్రాంతాలలో

దశాబ్దాలుగా వేధిస్తున్న తాగునీటి కష్టాలపై అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి పెట్టాలని గ్రామీణ ప్రాంత ప్రజానీకం కోరుకుంటున్నారు, ఎమ్మిగనూరు,నందవరం,గోనెగండ్ల మండలాల్లో దశాబ్దాలుగా వేధిస్తున్న తాగునీటి సమస్యపై గోనెగండ్ల మండలం పరిధిలోని పెద్దన్నట్టురు అల్వాల కులుమాల ఎర్రబడి వీరంపల్లి కుర్నూరు పిల్లిగుండ్ల ఒంటరి దీన్నే ఎన్ని కండ్ల గంజహళ్లి అయ్యకొండ బైలుప్పల అగ్రహారం మరియు గోనెగండ్ల చిన్న మరియు పెద్ద మరి వీడు మరియు ఎమ్మిగనూరు మండలం లో నా ప్రతి పల్లెలో తాగునీటి గురించి ఏ.అధికారులు,పార్టీ నాయకులు చుట్టము చూపుగా వచ్చి వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేసిన నందవరం మండలంలోని ప్రతి పల్లెలో గ్రామీణ ప్రాంత ప్రజలు,

ఇప్పటికైనా వేసవి తాగునీటి కష్టాలను తీరుస్తారని అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందిస్తారని ఆశగా ఎదురు చూస్తున్న గ్రామీణ ప్రాంత ప్రజలు...

# ఆసియాలోనే అతి పొడవైన 'హంద్రీనీవా' కాలువ పూర్తితోనే రాయలసీమ రతనాల సీమ

**ఉత్తేజిత ప్రతినిధి,**



**ఇదే కూటమి ప్రభుత్వ లక్ష్యం**

**జూన్ 10కల్లా పూర్తి చేసేందుకు శరవేగంగా పనులు - మంత్రి నిమ్మల2024 జూన్ లో ప్రమాణస్వీకారం చేసిన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంవత్సరం తిరక్కుండానే హంద్రీనీవా పనులు పూర్తి చేయాలనుకోవడం రాయలసీమ పట్ల అనుకున్న చిత్తశుద్ధికి నిదర్శనం.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత హంద్రీనీవాకు సంబంధించి ప్రధాన కాలువ, అనుబంధ కాలువలు కలిపి 700 కిలోమీటర్ల పొడవున 9 నెలల కాలంలో పనులు శరవేగంగా పూర్తి చేస్తుండటం సరికొత్త రికార్డ్ .వైసిపి ప్రభుత్వం 20 20 జూన్ నాటికి హంద్రీనీవా పూర్తి చేస్తామని వర్క్ ఆర్డర్లు ఇచ్చి, టెండర్లు పిలిచి, ప్రగల్బాలు పలికి తట్ట మట్టి కూడా తీయలేదు హంద్రీనీవా కాలువకు సంబంధించి చంద్రబాబు హయాంలో ఏర్పాటుచేసిన 3850 సామర్థ్యం ఉన్న మోటార్లను కూడా వైకాపా ప్రభుత్వం వాడుకోలేకపోయింది.**

రాయలసీమను రతనాల సీమ చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. హంద్రీనీవా పనుల పరిశీలనార్థం మంగళవారం పత్తికొండ నియోజకవర్గం వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. పనుల ప్రగతిని, శరవేగంగా జరుగుతున్న తీరును విలేకరులకు కూడా చూపించారు.

ఆసియాలోనే అతి పొడవైన హంద్రీనీవా మెయిన్ కెనాల్ ఈ ఏడాది జూన్ 10వ తేదీకి పూర్తి చేయాలన్న లక్ష్యంతో రేయింబవళ్లు యుద్ధ ప్రాతిపదికన పనులు చేస్తున్న తీరును ఆయన వివరించారు.

ప్రతిష్టాత్మక హంద్రీనీవా మెయిన్ కెనాల్ పొడవు 565 కిలోమీటర్లు గా, ఎత్తు 392 మీటర్లగా ఆయన విశదీకరించారు.రాష్ట్రంలోని పోలవరం తదితర ఏడెనిమిది ప్రధాన ప్రాజెక్టులలో హంద్రీనీవాను చేర్చి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టుకి ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారన్నారు.అందువల్లనే ఈ ఏడాది రాష్ట్ర బడ్జెట్లో చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో 3240 కోట్లు హెచ్ఎన్ ఎస్ఎస్ కు కేటాయించి రాయలసీమపై తనకున్న ప్రత్యేక అభిమానాన్ని చాటుకున్నారని మంత్రి నిమ్మల స్పష్టం చేశారు.. హంద్రీనీవా పూర్తి చేయడం ద్వారా మెయిన్ కెనాల్ ఆయ కట్టు పరిధిలోని అన్ని నియోజకవర్గ చెరువులను వాగులను నింపవచ్చని తద్వారా భూగర్భ జల సంపద అపారంగా పెరుగుతుందన్నారు. ఉదాహరణకు పత్తికొండ నియోజవర్గంలో 70 చెరువులు ఉన్నాయి. ఈ చెరువులన్నిటిని నింపితే 70 కిలోమీటర్ల మేర భూగర్భ జల సంపద పెరిగి భూములన్ని సస్యమలమవుతాయి అన్నారు. అలా కాకుండా ప్రధాన కాలువకే పరిమితమైతే కాలువకు ఇరువైపులా అటు అర కిలోమీటరు , ఇటు అర కిలోమీటరు మాత్రమే భూగర్భ జల వనరులు విస్తరిస్తాయన్నారు.వాస్తవాలు ఇలా ఉండగా కాలువ లైనింగ్ పనులకు వైకాపా నేతలు అడ్డు చెప్పడం, అర్థరహిత ఆరోపణలు చేయడం, అబద్ధాలు చెప్పడం వారి దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట అని మంత్రి దుయ్యబట్టారు.రాష్ట్ర చరిత్రలో రాయలసీమకు ఏ ముఖ్యమంత్రి చేయని ద్రోహం, అన్యాయం జగన్మోహన్ రెడ్డి చేశాడని మంత్రి రామానాయుడు ఎద్దేవా చేశారు.

గత టిడిపి పాలన, గడచిన ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనలో రాయలసీమకు సంబంధించి బడ్జెట్ కేటాయింపుల గణాంకాలను మంత్రి రామానాయుడు తులనాత్మకంగా వివరించి రాయలసీమకు జగన్ చేసిన అన్యాయాన్ని ఎండగట్టారు. 2014 -19 టీడీపీ పాలనలో హంద్రీనీవాకు 4000 కోట్లు ఖర్చు పెడితే వైసిపి ఐదేళ్ల పాలనలో కేవలం 500 కోట్లు మాత్రమే ఖర్చు చేసిన సంగతిని నిమ్మల గుర్తు చేశారు.

నాడు టిడిపి హయాంలో హంద్రీనీవా ఫేజ్ 1 లో 84 శాతం పనులు , ఫేజ్ 2లో 75 శాతం పనులు జరిగాయన్నారు. అలాగే రాయలసీమ ప్రాజెక్టులకు గత టిడిపి ప్రభుత్వం ఐదేళ్లలో 12411 కోట్లు కేటాయిస్తే , గడచిన ఐదేళ్ల వైకాపా కాలంలో కేవలం 2011 కోట్లు మాత్రమే విదిల్చి నట్లు నిమ్మల విమర్శించారు. హంద్రీనీవా లైనింగ్ పనులకు 2021లో జగన్ ప్రభుత్వం టెండర్లు పిలిచినప్పుడు నోరెత్తని వైకాపా నేతలు ఇప్పుడు లైనింగ్ పనులపై విమర్శలు చేయటం వారి రెండు నాలుకల ధోరణికి నిదర్శనం అన్నారు. హంద్రీనీవా పై మాట్లాడే నైతిక అర్హత వైకాపా నేతలకు లేదని ఖండించారు . 'గాలేరు నగరి' ని హంద్రీనీవాతో తూరలతో ( పైపులు ) అనుసంధానించిన పెద్దిరెడ్డి నిర్వాకాన్ని మంత్రి నిమ్మల నిచితంగా విమర్శించారు. హెచ్ ఎన్ ఎస్ ఎస్ ప్రధాన కాలువకు లైనింగ్ వద్దనే వైకాపా నేతలు పెద్దిరెడ్డి నిర్వాకానికి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. అందువల్ల చేతల ప్రభుత్వానికి, చేతకాని ప్రభుత్వానికి ఉన్న మధ్య వ్యత్యాసాన్ని ప్రజలు అర్థం చేసుకొని వైకాపా నేతల తప్పుడు మాటలు వినవద్దు. విమర్శలు పట్టించుకోవద్దు అంటూ నిమ్మల రాయలసీమ ప్రజలకు హితవు పలికారు. రాయలసీమలోని ప్రతి ఎకరాకు నీరు ఇచ్చి కరవు రహిత ప్రాంతంగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాని మోదీల నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికి మీ సంపూర్ణ మద్దతు ప్రకటించాలని నిమ్మల పిలుపునిచ్చారు.

# చిరుధాన్యాల సాగు పై శిక్షణ

## ఎమ్మిగనూరు నియోజకవర్గం లో షెడ్యూల్ కులాల ఉప ప్రణాళికలో భాగంగా ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రెసిహెంచీ వారి సహకారంతో ఏరువాక కేంద్రం

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**





గోనెగండ్ల ఏప్రిల్ 8 మంగళవారం కర్నూలు వారు రైతులకు చిరుధాన్యాల సాగులో మెళకువలు,విలువ ఆధారిత ఉత్పత్తులు తయారీ పై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఎరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సుజాతమ్మ మాట్లాడుతూ జొన్న,సజ్జ, రాగులు,సామ, ఊద, అరికలు, వరిగ సాగు మెళకువలు,పురుగు తెగుళ్ల యాజమాన్యం విలువ ఆధారిత ఉత్పత్తులు గురించి వివరించారు.మేలు రకాలు గురించి కలుపు యాజమాన్యం ,మార్కెటింగ్ పద్ధతుల గురించి వివరించారు. శాస్త్రవేత్త రవి కిషోర్ చిరుధాన్యాల విలువ ఆధారిత ఉత్పత్తులు గురించి వివరించారు.రాగిలో కాల్షియం,సజ్జలో ఇనుము ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో పెరుగుతాయి . ఆహార భద్రత పోషక భద్రత పోషకలు అందుతాయి అని వివరించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు సహాయ వ్యవసాయ సంచాలకులు మహమ్మద్ ఖాద్రి, గోనెగండ్ల మండల వ్యవసాయ అధికారిణి హేమలత, గ్రామ ఉద్యాన సహాయకులు రహీమ్, f.p.o సభ్యులు వెంకటేశ్వర్లు,రామాంజనేయులు, గ్రామ సర్పంచ్ వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

# వటపత్రశాయి అలంకారంలో కోదండరాముని వైభవం

**తిరుపతి ,ఉత్తేజిత ప్రతినిధి, ఏప్రిల్ 08**



ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు మంగళవారం ఉదయం వటపత్రశాయి అలంకారంలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 7.30 గంటల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. పురాణాల ప్రకారం.. జలప్రళయం సంభవించినపుడు శ్రీమహావిష్ణువు మర్రి ఆకుపై తేలియాడుతూ చిన్న శిశువుగా దర్శనమిస్తారు. కుడికాలి బొటనవేలిని నోటిలో పెట్టుకుని ఆస్వాదిస్తుంటారు. ఈ ఘట్టాన్ని గుర్తుచేస్తూ శ్రీమహావిష్ణువు అవతారమైన శ్రీరాముడు భక్తులకు కనువిందు చేశారు. భక్తుల కష్టాలను కడతేర్చేందుకు ఎప్పుడూ ముందుంటానని స్వామివారు ఈ అలంకారం ద్వారా తెలియజేస్తున్నారు. వటపత్రశాయి మహిమను అన్నమయ్య తన సంకీర్తనల్లో చక్కగా వర్ణించారు. వాహనసేవలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీ నటేష్ బాబు, సూపరింటెండెంట్ శ్రీ హనుమంతయ్య, శ్రీ టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ నవీన్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టండి.

**తిరుపతి,ఉత్తేజిత ప్రతినిధి, ఏప్రిల్ 08.**



నగరంలో ప్రజలకు వేసవి కాలంలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలోని 17 వార్డు లో గల దాసరి మఠం, పలణి థియేటర్ సందు తదితర ప్రాంతాల్లో మంగళవారం ఉదయం హెల్త్, ఇంజినీరింగ్ అధికారులతో కలసి కమిషనర్ పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పలు చోట్ల బోర్లు మరమ్మత్తులు చేయాలని ప్రజలు కోరుతున్నారని అన్నారు. వినియోగంలో లేని బోర్లలోని నీరు త్రాగడం వలన వ్యాధులు సోకే అవకాశం ఉందన్నారు. వినియోగిస్తున్న వాటిని మరమ్మతులు చేయించాలని అన్నారు. అలాగే ప్రజలకు సురక్షితమైన నీరు అందించేలా అధికారులు చూడాలని అన్నారు. ఎండాకాలంలో త్రాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని అన్నారు. పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి వీధికి, ఇంటికి చెత్త బండి వెళ్ళి తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలని అన్నారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ మహేష్, ఏసిపి బాలాజీ, రెవెన్యూ ఆఫీసర్ రవి, ఫైర్ ఆఫీసర్ శ్రీనాథ్ రెడ్డి, సర్వేయర్ కోటేశ్వర రావు, తదితరులు ఉన్నారు.

# మారెమ్మ అమ్మవారి దేవరకు సర్వం సిద్ధం

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ ఏప్రిల్ 8**



సి.బెళగల్ మండల పరిధిలోని తిమ్మందొడ్డి గ్రామంలో బుధవారం నిర్వహించే గ్రామ దేవత దేవర ఉత్సవాలకు ఏర్పాట్లు సర్వం సిద్ధం చేసినట్లు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తెలిపారు. తిమ్మందొడ్డి గ్రామంలో కొలువై ఉన్న మారెమ్మ అమ్మవారి దేవరను మంగళవారం రాత్రి అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించిన అనంతరం కుంభం కావులతో బుధవారం వేకువజావన ఆలయానికి చేరుకొని అమ్మవారికి మొక్కులు చెల్లిస్తారని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తెలిపారు. కావున మారెమ్మ అమ్మవారి దేవరకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మారమ్మ అమ్మవారి దీవెనలు పొందాలని ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తెలిపారు.

# సామాన్యులపై పెను భారం,పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి: ఏపీ మహిళా సమాఖ్య (ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ)

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది**




ఎమ్మిగనూరు ఏప్రిల్ 8 మంగళవారం పట్టణంలోని మహిళ సమస్య సమాఖ్యకేంద్ర ప్రభుత్వం సామాన్యులపై పెను భారం మోపడం చాలా దుర్మార్గం, పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఏపీ మహిళా సమాఖ్య (ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ) పట్టణ కార్యదర్శి యు.ఈరమ్మ తెలిపారు.అనంతరం స్థానిక సిపిఐ కార్యాలయంలో మహిళా సమాఖ్య ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.సందర్భంగా యు.ఈరన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకం పేరుతో గ్యాస్ సిలిండర్ ధర పెంచుతూ పోతుండడంతో సామాన్యులపై భారం పడుతూనే ఉందని తాజాగా గ్యాస్ ధర ఒకేసారి రూ 50 రూపాయలు పెంచడంతో రూ.858 ఉన్న గృహ వినియోగానికి వాడే 14.2 కిలోల గ్యాస్ సిలిండర్ ధర ఏకంగా రూ 908 కి చేరిందని సామాన్యులపై గ్యాస్ భారం పెరిగిందని వారు తెలిపారు. గ్యాస్ సిలిండర్ ధర పెంచి పేదల బతుకులతో ఆడుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంవత్సరంలో మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తానని చెప్పి మొదటి సిలిండర్ కి డబ్బులు ఇవ్వలేదనీ, ఇప్పుడు మళ్లీ 50 రూపాయలు పెంచితే గ్యాస్ ఎలా కొని వంట చేసుకుని తినాలి, గ్యాస్ ధరలు పెరగడంతో మళ్లీ కట్టెల తెచ్చుకుని వండుకోవలసిన పరిస్థితి వస్తుందని సామాన్య ప్రజల పరిస్థితులను గమనించి వెంటనే పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని లేనిపక్షంలో ఏపీ మహిళా సమైక్య ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపడతామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏపీ మహిళా సమైక్య కార్యకర్తలు వాణి, నాగవేణిమ్మ,ఉరుకుందమ్మా, శాంతి,వెంకటలక్ష్మి,వీరమ్మ, చామండి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తేజిత దినపత్రిక




## రోహిత్‌తో ఆటను ఆస్వాదిస్తా..: కోహ్లీ

న్యూఢిల్లీ: భారత క్రికెట్ జట్టులో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలది ప్రత్యేక స్థానం. దశాబ్దాలుగా ఇద్దరూ కలిసి ఆడుతుండడంతో పాటు ఎన్నో విజయాలు అందించిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో రోహిత్‌తో కలిసి ఆడడాన్ని ఎంతగానో ఆస్వాదించినట్టు విరాట్ తెలిపాడు. 'ఇద్దరం దాదాపు ఒకేసారి జట్టులోకి వచ్చాం. అప్పటి నుంచి ఇప్పటి వరకు మాది సుదీర్ఘ ప్రయాణం. కలిసి ఆడాం.. కలిసి నేర్చుకున్నాం. ఎన్నో ఆలోచనలను పంచుకున్నాం. అలాగే ఒకరిపై మరొకరం నమ్మకం ఉంచుతూ జట్టు విజయాల కోసం తోడ్పడ్డాం. ఈ క్రమంలో మా మధ్య ఎన్నో మధుర స్మృతులున్నాయి. వాటన్నింటినీ ఎంజాయ్ చేశాను' అని విరాట్ పేర్కొన్నాడు.




## చరిత్ర సృష్టించిన హితేశ్

### ప్రపంచ బాక్సింగ్ కప్‌లో స్వర్ణం



దిల్లీ: ప్రపంచ బాక్సింగ్ కప్‌లో స్వర్ణం గెలిచిన తొలి భారతీయుడిగా హితేశ్ గులియా చరిత్ర సృష్టించాడు. గాయం కారణంగా ప్రత్యర్థి ఒడెల్ కమరా (ఇంగ్లాండ్) 70కేజీ ఫైనల్లో వాకోవర్ ఇవ్వడంతో హితేశ్ విజేతగా నిలిచాడు. ఫైనల్ చేరిన మరో భారత బాక్సర్ అభినాష్ జమ్వాల్ (65కేజీ) రజతంతో సరిపెట్టుకున్నాడు. ఫైనల్లో అతడు బ్రెజిల్‌కు చెందిన యురి రీస్ చేతిలో ఓడిపోయాడు. భారత్ మొత్తం ఆరు పతకాలతో ప్రపంచ బాక్సింగ్ కప్‌ను ముగించింది. జదుమణి సింగ్ (50కేజీ), మనీష్ (55కేజీ), సచిన్ (60కేజీ), విశాల్ (90కేజీ) కాంస్య పతకాలు గెలుచుకున్నారు. టోర్నమెంట్‌కు ముందు బ్రెజిల్‌లో నిర్వహించిన సన్నాహక శిబిరం తనకు, జట్టుకు ఎంతో ఉపయోగపడిందని హితేశ్ అన్నాడు. మొత్తం 10 మంది భారత బాక్సర్లు ఈ టోర్నీలో పోటీపడ్డారు.


# సన్‌రైజర్స్ పరాజయ పరంపర

## గుజరాత్ చేతిలో చిత్తు

హైదరాబాద్: సన్‌రైజర్స్‌కు మళ్లీ భంగపాటు. సొంతగడ్డపై ఇంకో పరాభవం. గుజరాత్ టైటాన్స్ పేసర్, హైదరాబాదీ మహ్మద్ సిరాజ్ (4/17) ఐపీఎల్‌లోనే కాక టీ20 క్రికెట్లో తన అత్యుత్తమ బౌలింగ్ గణాంకాలు నమోదు చేసిన వేళ.. సన్‌రైజర్స్‌కు వరుసగా నాలుగో మ్యాచ్‌లోనూ చుక్కెదురైంది. ఆదివారం ఉప్పల్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ 7 వికెట్ల తేడాతో సన్‌రైజర్స్‌ను చిత్తుచేసింది. 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' సిరాజ్ దెబ్బకు మొదట సన్‌రైజర్స్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 152 పరుగులే చేయగలిగింది. నితీశ్‌కుమార్‌రెడ్డి (31బీ 34 బంతుల్లో 3ఐ4) టాప్‌స్కోరర్. అనంతరం గుజరాత్ మరో 20 బంతులు మిగిలివుండగానే లక్ష్యాన్ని ఛేదించింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (61 నాటౌట్‌బీ 43 బంతుల్లో 9ఐ4), వాషింగ్టన్ సుందర్ (49బీ 29 బంతుల్లో 5ఐ4, 2ఐ6), షెఫానీ రూథర్‌ఫర్డ్ (35 నాటౌట్‌బీ 16 బంతుల్లో 6ఐ4. 1ఐ6) సత్తా చాటడంతో 16.4 ఓవర్లలోనే, 3 వికెట్లు మాత్రమే కోల్పోయి విజయాన్నందుకుంది.

### గిల్, సుందర్ ధనాధన్

153 పరుగుల లక్ష్యం.. పొట్టి ఫార్మాట్లో ఏమంత కష్టం కాదు. కానీ పిచ్ నెమ్మదించడంతో సన్‌రైజర్స్ కంటే నిదానంగా గుజరాత్ ఇన్నింగ్స్ మొదలైంది. బ్యాటుపైకి బంతి రాకపోవడంతో పరుగులు సాధించేందుకు గుజరాత్ ఇబ్బంది పడింది. సాయి సుదర్శన్ (5)ను షమి.. బట్లర్ (0)ను కమిన్స్ ఔట్ చేయడంతో గుజరాత్‌పై మరింత ఒత్తిడి పెరిగింది. 4 ఓవర్లలో గుజరాత్ 17/2తో కష్టాల్లోకి చిక్కుకుంది. అయితే క్రీజులో కుదురుకున్న గిల్.. షమి బౌలింగ్‌లో 2 బౌండరీలు రాబట్టి స్కోరు బోర్డును కదిలించాడు. ఆశ్చర్యకరంగా నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన వాషింగ్టన్ సుందర్.. సిమర్‌జీత్ బౌలింగ్‌లో రెండేసి బౌండరీలు, సిక్సర్లతో చెలరేగి మ్యాచ్ గమనాన్నే మార్చేశాడు. పవర్ ప్లే ముగిసేసరికి గుజరాత్ 48/2తో మెరుగైన స్థితికి చేరుకుంది. అక్కడ్నుంచి ఆటంతా గుజరాత్‌దే. గిల్, సుందర్ పోటీపడి పరుగులు రాబట్టారు. ఈ క్రమంలో గిల్ 36 బంతుల్లోనే అర్ధసెంచరీ పూర్తి చేసుకున్నాడు. అర్ధశతకానికి ఒక్క పరుగు దూరంలో సుందర్ ఔటయ్యాడు. వీళ్లిద్దరూ రెండో వికెట్‌కు 90 పరుగులు (56 బంతుల్లో) జోడించి సన్‌రైజర్స్‌కు మ్యాచ్‌ను దూరం చేశారు. గిల్‌కు జతకలిసిన రూథర్‌ఫర్డ్ మిగతా పని పూర్తి చేశాడు. గిల్, రూథర్‌ఫర్డ్ మూడో వికెట్‌కు అజేయంగా 47 పరుగులు (21 బంతుల్లో) జోడించారు.






### తేలిపోయిన హైదరాబాద్ బ్యాటర్లు

మొదట ఉప్పల్ వికెట్‌పై శుభ్‌మన్ గిల్ బౌలింగ్ ఎంచుకోవడం ఆశ్చర్యం కలిగించినా.. గుజరాత్ బౌలర్లు అద్భుతమైన ప్రదర్శనతో కెప్టెన్ నిర్ణయానికి న్యాయం చేశారు. ముఖ్యంగా ఉప్పల్ పిచ్‌పై పూర్తి అవగాహన కలిగిన సిరాజ్ పరిస్థితులకు తగ్గట్లు బౌలింగ్ చేసి సన్‌రైజర్స్‌ను దెబ్బ తీశాడు. మిగతా బౌలర్లూ కట్టుదిట్టంగా బంతులేశారు. తక్కువ వేగంతో బంతులేస్తూ, వైవిధ్యం చూపిస్తూ బ్యాటర్లను బోల్తాకొట్టించారు. మొదట ట్రావిస్ హెడ్ (8).. తర్వాత అభిషేక్‌శర్మ (18బీ 16 బంతుల్లో 4ఐ4) సిరాజ్ ఉచ్చులో చిక్కుకుని ఔటయ్యారు. దీంతో పవర్ ప్లేలో సన్‌రైజర్స్ 45/2 స్కోరుకే పరిమితమైంది. 3 ఓవర్లేసి 14 పరుగులే ఇచ్చిన సిరాజ్ రెండు కీలక వికెట్లు తీసి సన్‌రైజర్స్ టాప్ లేపాడు. ఇషాంత్ శర్మ బౌలింగ్‌లో 3 బౌండరీలతో జోరు చూపించిన ఇషాన్ కిషన్ (17బీ 14 బంతుల్లో 2ఐ4).. ఆ తర్వాత అసౌకర్యంగా కనిపించాడు.

**ఒత్తిడిలో పడ్డ ఇషాన్..** ప్రసిధ్ కృష్ణ (2/25) షార్ట్ పిచ్ బంతికి వికెట్ సమర్పించుకున్నాడు. ఫలితంగా 50 పరుగులకే సన్‌రైజర్స్ మొదటి 3 వికెట్లు కోల్పోయింది. అక్కడ్నుంచి గుజరాత్ బౌలర్లు మరింత కట్టుదిట్టంగా బౌలింగ్ చేస్తూ బ్యాటర్లపై ఒత్తిడి పెంచారు. 5-10 మధ్య 6 ఓవర్లలో బౌండరీయే రాలేదు. సన్‌రైజర్స్ 10 ఓవర్లలో 3 వికెట్లకు 64 పరుగులే చేసింది. ఇన్నింగ్స్ ద్వితీయార్ధంలో బ్యాటర్లను కట్టిపడేసే బాధ్యత స్పిన్నర్లు రషీద్‌ఖాన్, సాయి కిషోర్ (2/24) తీసుకున్నారు. దీంతో నితీశ్, క్లాసెన్ (27బీ 19 బంతుల్లో 2ఐ4, 1ఐ6)లు భారీ షాట్లు ఆడలేక ఇబ్బంది పడ్డారు. చివరికి రషీద్ వేసిన 13వ ఓవర్లో నాలుగో బంతి (76వ బంతి)కి క్లాసెన్ సిక్సర్ బాదాడు. సన్‌రైజర్స్ ఇన్నింగ్స్‌లో ఇదే మొదటి సిక్సర్. అయితే ఆ తర్వాతి ఓవర్లోనే పెద్ద ఎదురుదెబ్బ తగిలింది.



సాయి కిషోర్ బౌలింగ్‌లో 2 బౌండరీలతో సన్‌రైజర్స్‌ను 100 పరుగుల మైలురాయికి తీసుకెళ్లిన క్లాసెన్.. క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. మొదటి స్పెల్‌లో రెండు వికెట్లతో చెలరేగిన సిరాజ్.. తన చివరి ఓవర్లోనూ విజృంభించాడు. ఇన్నింగ్స్ 19వ ఓవర్లో అనికేత్‌వర్మ (18బీ 14 బంతుల్లో 2ఐ4), సిమర్‌జీత్ సింగ్ (0)లను ఔట్ చేసిన సిరాజ్ ఈ సీజన్‌లో తన అత్యుత్తమ బౌలింగ్ గణాంకాలు నమోదు చేశాడు. ఆఖరి ఓవర్లో ఇషాంత్ (0/53) గాడి తప్పడంతో కమిన్స్ (22 నాటౌట్‌బీ 9 బంతుల్లో 3ఐ4, 1ఐ6) సన్‌రైజర్స్ స్కోరును 150 పరుగుల మార్కును దాటించాడు. సన్‌రైజర్స్ స్కోరులో మూడింట ఒక వంతు పరుగులు ఇషాంత్ ఇచ్చినవే. సన్‌రైజర్స్ 19 ఓవర్లకు 135/8తో ఉండగా.. ఇషాంత్ చివరి ఓవర్లో 17 పరుగులు సమర్పించుకున్నాడు. సన్‌రైజర్స్ ఇన్నింగ్స్‌లో ఇదే అత్యుత్తమ ఓవర్. సన్‌రైజర్స్ ఇన్నింగ్స్‌లో రెండే సిక్సర్లు నమోదయ్యాయి.




## బుమ్రా వచ్చేశాడు

### నేడు ఆర్సీబీతో మ్యాచ్‌లో బరిలోకి

ముంబయి: ఐపీఎల్-18లో నాలుగు మ్యాచ్‌లు ఆడి మూడింట్లో ఓడిన ముంబయికి ఉపశమనాన్ని ఇచ్చే వార్త. స్టార్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా ఆ జట్టులో చేరాడు. సోమవారం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తో మ్యాచ్‌లో బుమ్రా బరిలోకి దిగనున్నాడు. ఐపీఎల్‌లో ఆడేందుకు జాతీయ క్రికెట్ అకాడమీ నుంచి బుమ్రాకు ఆమోదం లభించింది. ఆదివారం ఈ విషయాన్ని ముంబయి ఇండియన్స్ సామాజిక మాధ్యమాల్లో పంచుకుంది. వెన్ను సంబంధిత సమస్యలతో బాధపడిన బుమ్రా.. చివరిగా ఈ ఏడాది జనవరిలో ఆస్ట్రేలియాతో బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో ఆడాడు. ఆ తర్వాత స్వదేశంలో ఇంగ్లాండ్‌తో సిరీస్.. ఆపై ఛాంపియన్స్ ట్రోఫీకి దూరమయ్యాడు. ఐపీఎల్‌లో తొలి ముంబయి తొలి నాలుగు మ్యాచ్‌లకు అందుబాటులో లేకుండా పోయాడు. బుమ్రా రాక కచ్చితంగా ముంబయి విశ్వాసాన్ని పెంచేదే. "బెంగళూరుతో మ్యాచ్‌కు బుమ్రా అందుబాటులో ఉన్నాడు. ఆదివారం అతడు సాధన కూడా చేశాడు. ఎలాంటి ఇబ్బంది లేకుండానే బంతులు వేశాడు. ఆర్సీబీపై బుమ్రా ఆడతాడు" అని ముంబయి కోచ్ మహేల జయవర్ధనే తెలిపాడు. మరోవైపు నెట్ ప్రాక్టీస్‌లో గాయం కావడంతో లఖ్‌నవూ మ్యాచ్‌కు దూరమైన స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ కూడా ఆర్సీబీపై ఆడే అవకాశాలున్నాయి. రోహిత్ సాధనలో ఎలాంటి ఇబ్బంది ఎదుర్కోలేదని మహేల చెప్పాడు. మరోవైపు బయటి మైదానాల్లో వరుసగా రెండు మ్యాచ్‌ల్లో గెలిచి, సొంతగడ్డపై గుజరాత్ చేతిలో ఓడిన బెంగళూరు.. ముంబయిపై ఎలా ఆడుతుందనేది ఆసక్తికరం. కోల్‌కతాతో తొలి మ్యాచ్‌లో అజేయంగా 59 పరుగులు చేసిన స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి.. తర్వాత రెండు మ్యాచ్‌ల్లో సత్తా చాటలేకపోయాడు. ముంబయిపై విరాట్ రాణించాలని ఆర్సీబీ కోరుకుంటోంది.

## ఆ ఊహాగానాలపై ధోని ఏమన్నాడంటే..



చెన్నై: ఐపీఎల్ నుంచి ధోని రిటైర్ కానున్నట్లు ఊహాగానాలు జోరుగా సాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ధోని స్పందించాడు. ఇప్పుడే రిటైర్ కావట్లేదని చెప్పాడు. నిర్ణయం తీసుకోవడానికి తనకింకా పది నెలల సమయం ఉందని అన్నాడు. "నేనింకా ఐపీఎల్ ఆడుతున్నా. ఏ ఏడాదికా ఏడాది నిర్ణయం తీసుకుంటున్నా. ఇప్పుడు నా వయసు 43. ఈ సీజన్ ఐపీఎల్ ముగిసే సరికి 44 పూర్తవుతాయి. మరో ఏడాది ఆడాలా వద్దా అన్న దానిపై నిర్ణయం తీసుకోవడానికి నాకు ఇంకా 10 నెలల సమయం ఉంది. నిర్ణయం తీసుకునేది నేను కాదు.. నా శరీరం" అని ధోని అన్నాడు. ఈ ఐపీఎల్‌లో ధోని బ్యాటుతో పెద్దగా రాణించలేకపోతున్న సంగతి తెలిసిందే. పరుగులు చేయడానికి అతడు కష్టపడుతున్నాడు. సీఎస్కే నాలుగు మ్యాచ్‌ల్లో ఒక్కటే నెగ్గింది.

# 50 వసంతాల మైక్రోసాఫ్ట్




ప్రపంచంలోని దిగ్గజ సాఫ్ట్‌వేర్ ఉత్పత్తుల సంస్థ మైక్రోసాఫ్ట్ 50 వసంతాలను పూర్తి చేసుకుంది. విండోస్ లాంటి సాఫ్ట్‌వేర్‌ల ద్వారా వ్యక్తిగత కంప్యూటర్ల (పీఎస్) విభాగంలో విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చిన ఈ సంస్థను 1975, ఏప్రిల్ 4న బిల్‌గేట్స్, పాల్ అలెన్ స్థాపించారు. ఆల్టెయిర్ 8800 కంప్యూటర్‌కు సాఫ్ట్‌వేర్ అభివృద్ధి చేయాలన్న వీరిద్దరి ఆలోచనతో ఈ సంస్థ ప్రయాణం ప్రారంభమైంది. ఆ తర్వాత ఎంఎస్-డాస్‌ను తీసుకొని రావడం ద్వారా పీఎస్‌ల ఆపరేటింగ్ సిస్టమ్ విభాగాన్ని శాసించే స్థాయికి మైక్రోసాఫ్ట్ ఎదిగింది. విండోస్‌తో తన స్థానాన్ని మరింత పటిష్ఠం చేసుకుంది. 1980 నుంచి 2021 మధ్య ఎంఎస్-డాస్‌లో 9 ప్రధాన వెర్షన్‌లను, విండోస్‌లో 15 వెర్షన్‌లను మైక్రోసాఫ్ట్ తీసుకొచ్చింది. ఇంటర్నెట్ సేవలు, క్లౌడ్ కంప్యూటింగ్, వీడియో గేమింగ్, కృత్రిమ మేధ లాంటి విభాగాల్లోనూ ఈ సంస్థ అడుగుపెట్టింది. 1986లో పబ్లిక్ ఇష్యూకు వచ్చిన ఈ కంపెనీ.. ప్రస్తుతం అమెరికాలో అత్యంత విలువైన కంపెనీల్లో ఒకటి కాగా, ప్రపంచంలో అత్యంత విలువైన బ్రాండ్లలోనూ ఒకటిగా ఉంది.

**ఆ పేరు ఎలా పెట్టారంటే..:** మైక్రో ప్రాసెసర్స్, సాఫ్ట్‌వేర్‌లపై దృష్టి సారించే ఉద్దేశంతో మైక్రో-సాఫ్ట్ పేరు మీద 50 ఏళ్ల క్రితం మైక్రోసాఫ్ట్ ఏర్పాటయ్యింది. ఎంఎస్-డాస్‌పై విండోస్ జీయూఐ ద్వారా ఆపరేటింగ్ సిస్టమ్‌లో తన సామర్థ్యమేమిటో తెలియజేసిన ఈ సంస్థ.. విండోస్ 95 ద్వారా ప్రపంచాన్ని తన వైపు తిప్పుకునేలా చేసుకుంది. విండోస్ 95 పరిచయం చేసిన డెస్క్‌టాప్, ఫైల్ ఎక్స్‌ప్లోరర్, మై డాక్యుమెంట్స్, రీసైకిల్‌బిన్ లాంటి కీలక ప్రత్యేకతలను ఇప్పటికీ వాడుతుండటం విశేషం.

**మ్యాక్ కోసం తీసుకొచ్చి..:** 1980లో మైక్రోసాఫ్ట్ అభివృద్ధి చేసిన సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌లు.. ఆఫీస్ సూట్‌గా మారాయి. ఆఫీస్ సూట్ అంటే వివిధ అప్లికేషన్ల సమాహారం. వీటిలో వర్డ్ ప్రాసెసింగ్ (వర్డ్), స్ప్రెడ్‌షీట్‌లు (ఎక్సెల్), ప్రజెంటేషన్‌లు(పవర్ పాయింట్) లాంటివి ఉంటాయి. 1989లో మ్యాక్ కోసం వీటిని విడుదల చేసింది. విండోస్, ఆఫీస్‌లకు విశేష ఆదరణ రావడంతో ప్రపంచంలోని అత్యంత విలువైన సాంకేతిక కంపెనీగా మైక్రోసాఫ్ట్ అవతరించింది.

**ఏఐ వేగవంతం దిశగా..:** విండోస్, ఆఫీస్ విజయవంతం కావడం.. మరిన్ని విభాగాల్లోకి తన కార్యకలాపాలను విస్తరించేందుకు మైక్రోసాఫ్ట్‌కు ఉపయోగపడింది. ఎక్స్‌బాక్స్ గేమ్ కన్సోల్ (2001), అజ్యూర్ క్లౌడ్ కంప్యూటింగ్ (2008), బింగ్ సెర్చ్ ఇంజిన్ (2009) లాంటివి ఇందులో కొన్ని. గేమింగ్, క్లౌడ్ కంప్యూటింగ్‌లో అడుగుపెట్టిన ఈ సంస్థ.. ఏఐ ట్రాన్స్‌ఫర్మేషన్‌పైనా దృష్టి సారించడాన్ని వేగవంతం చేసింది.

### బిల్‌గేట్స్ సమక్షంలో సంస్థ ఉద్యోగుల నిరసన

**వాషింగ్టన్:** గాజాలో విధ్వంసం సృష్టిస్తున్న ఇజ్రాయెల్ సైన్యానికి ఏఐ సాంకేతికతను అందించడం మానుకోవాలంటూ మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ సమక్షంలోనే ఆ సంస్థ ఉద్యోగులు నిరసన తెలిపారు. మైక్రోసాఫ్ట్ 50 వసంతాల సందర్భంగా ఆ సంస్థ ఏఐ సీఈఓ ముస్తఫా సులేమాన్ ప్రజెంటేషన్ ఇస్తుండగా ఈ పరిణామం చోటుచేసుకుంది. మైక్రోసాఫ్ట్ ఉద్యోగిని ఇబ్తిహాల్ అబూసాద్ లేచి.. "ముస్తఫా.. ఏఐను మంచి కోసం ఉపయోగిస్తామన్నారు. కానీ ఇజ్రాయెల్ సైన్యానికి విక్రయిస్తున్నారు. ఇప్పటివరకు గాజాలో 50 వేల మంది మరణించారు. ఇది ఆపేయండి" అని గట్టిగా కేకలు వేశారు. ఆమెను బయటకు పంపివేస్తుండగా స్కార్ఫ్‌ను ఆమె వేదిక పైకి విసిరేశారు. తర్వాత గేట్స్, సత్యనాదెళ్ల వేదికపై ఉండగా.. మరో ఉద్యోగిని వనియా అగర్వాల్ సైతం నిరసన తెలిపారు.




## ఫిబ్రవరిలో తగ్గిన క్రెడిట్ కార్డుల వినియోగం


హైదరాబాద్: క్రెడిట్ కార్డుల వినియోగం ఫిబ్రవరి నెలలో క్షీణతను నమోదు చేసింది. ఆర్‌బీఐ ఇటీవల విడుదల చేసిన నివేదికను విశ్లేషిస్తూ.. ఆర్థిక సేవల సంస్థ అసిత్ సి మెహతా ఇన్వెస్ట్‌మెంట్ ఇంటర్మీడియట్స్ విడుదల చేసింది. దీని ప్రకారం దేశంలో క్రెడిట్ కార్డు వినియోగం ఫిబ్రవరిలో 7 నెలల కనిష్ఠానికి చేరుకుంది. నెలవారీగా చూస్తే మొత్తం కార్డు ఖర్చులు 9 శాతం తగ్గి రూ.1,67,200 కోట్లకు చేరుకున్నాయి. గత ఏడాదితో పోల్చి చూస్తే ఖర్చు 12 శాతం పెరిగిందని నివేదిక పేర్కొంది. లావాదేవీల సంఖ్య 8 శాతం తగ్గి 3.96 కోట్లకు చేరుకుంది. ఫిబ్రవరి 2024తో పోలిస్తే లావాదేవీల సంఖ్య 27 శాతం వృద్ధి నమోదు చేసింది. గత 13 నెలల కాలంతో పోలిస్తే వృద్ధి అంత అధికంగా లేదు. లావాదేవీకి సగటు ఖర్చు తగ్గింది. జనవరిలో సగటు క్రెడిట్ కార్డు లావాదేవీ రూ.4,282 ఉండగా, ఫిబ్రవరిలో రూ.4,219కి పడిపోయింది. ఖర్చుల విషయంలో వినియోగదారుల జాగ్రత్త పెరిగిందనేందుకు ఇది సూచనగా చెప్పొచ్చు.

పన్ను చెల్లింపు నేపథ్యంలో..: ఫిబ్రవరి నెలలో చాలామంది పన్ను ప్రణాళికలపై దృష్టి సారిస్తారు. దీంతో కొన్ని ఖర్చులను తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తారు. అంతేకాకుండా పండగలూ పెద్దగా ఉండవు. అందుకే, కార్డు ఖర్చులు తగ్గినట్లు నివేదిక పేర్కొంది. మొత్తం క్రెడిట్ కార్డుల సంఖ్య జనవరితో పోలిస్తే 0.4 శాతం పెరిగి 1.09 కోట్లకు చేరుకుంది. వార్షిక వృద్ధి పరంగా ఇది 9 శాతం క్షీణించింది. జూన్ 2021 తర్వాత ఇది కాస్త తగ్గింది.

## కేంద్ర బ్యాంకులకూ ‘బంగారం’ అంటే ఇష్టమే

హైదరాబాద్: సాధారణ, మధ్యతరగతి ప్రజలే కాదు, కేంద్ర బ్యాంకులు సైతం బంగారంపై మోజు పడుతున్నాయి. ఏ నెలకా నెల పెద్దఎత్తున బంగారాన్ని కొని నిల్వ చేస్తున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో వివిధ దేశాలకు చెందిన కేంద్ర బ్యాంకులు నికరంగా 24 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసినట్లు వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ (డబ్ల్యూజీసీ) తాజాగా వెల్లడించింది. నేషనల్ బ్యాంక్ ఆఫ్ పోలండ్ అత్యధికంగా బంగారాన్ని కొనుగోలు చేసినట్లు పేర్కొంది. పీపుల్స్ బ్యాంక్ ఆఫ్ చైనా, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ద రిపబ్లిక్ ఆఫ్ తుర్కియే, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ జోర్డాన్, చెక్ నేషనల్ బ్యాంక్, ఖతర్ సెంట్రల్ బ్యాంక్ ఈ ఏడాది ఫిబ్రవరిలో నికరంగా బంగారాన్ని కొనుగోలు చేసిన కేంద్ర బ్యాంకుల జాబితాలో ఉన్నాయి.

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయెల్- హమాస్ పరస్పరం దాడులు చేసుకోవడం, అంతర్జాతీయంగా ఆర్థికాభివృద్ధి మందగించడం, అధిక ద్రవ్యోల్బణం సమస్యగా మారడం, వివిధ దేశాల కరెన్సీల విలువ తగ్గిపోవడం, మరికొన్ని ఇతర కారణాలు బంగారానికి గిరాకీ పెంచిన విషయం విదితమే. దీనికి తోడు ఇప్పుడు అదనంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొదలుపెట్టిన దిగుమతి సుంకాల యుద్ధం ప్రపంచ వ్యాప్తంగా అనిశ్చితికి తావిచ్చింది. దీంతో బంగారానికి గిరాకీ తగ్గకపోగా ఇంకా పెరిగినట్లు నిపుణులు విశ్లేషిస్తున్నారు.




## ఏజెంటిక్ ఏఐ వినియోగంలో భారత్ టాప్

దిల్లీ: ఏజెంటిక్ ఏఐ వినియోగంలో అంతర్జాతీయ అగ్రగామిగా భారత్ ఎదుగుతోందని డెలాయిట్ నివేదిక పేర్కొంది. అటానమస్ ఏజెంట్‌లను అభివృద్ధి చేయడంపై 80 శాతానికి పైగా మన కంపెనీలు దృష్టి పెట్టాయని వెల్లడించింది. మానవ సూచనలు లేకుండా ప్రత్యేకమైన లక్ష్యాలను సాధించేందుకు స్వయంప్రతిపత్తితో పనిచేసే కృత్రిమ మేధ (ఏఐ) వ్యవస్థలను అటానమస్ ఏజెంట్‌లుగా పరిగణిస్తారు. టాస్క్‌లు, ప్రాసెస్‌లను ఆటోమేట్ చేసేందుకు ఈ ఏజెంట్‌లను వినియోగించే ప్రక్రియను ఏజెంటిక్ ఏఐగా వ్యవహరిస్తారు. వినూత్నత, సామర్థ్యాల కోసం ఏఐ వినియోగించడంపై భారత సంస్థలు మొగ్గుచూపుతున్నాయని డెలాయిట్ స్టేట్ ఆఫ్ జెన్‌ఏఐ (ఫోర్త్ వేవ్) నివేదిక తెలిపింది. దేశీయంగా జెనరేటివ్ ఏఐ (జెన్‌ఏఐ), ఏజెంటిక్ ఏఐ వినియోగం

పట్ల భారత్ కంపెనీల వైఖరిని ఈ నివేదిక వెల్లడించింది. 14 దేశాల్లో 2,773

మంది సి-

సూట్ లీడర్లపై డెలాయిట్ ఈ సర్వే నిర్వహించింది.

మల్టీ-ఏజెంట్ పని చాలా కీలకమని 50 శాతం దేశీయ సంస్థలు అభిప్రాయపడ్డాయి. ఆటోమేషన్ కోసం ఏఐ వినియోగించాలని దాదాపు 70 శాతం భావిస్తున్నాయి. 10కి పైగా జెన్‌ఏఐ ప్రయోగాలను సగానికి పైగా సంస్థలు నిర్వహిస్తున్నాయి.

ఎర్రర్స్ (36 శాతం), బయాస్ అండ్ హాలుసిజేషన్స్ (30 శాతం), డేటా నాణ్యత (30 శాతం) వంటివి ఇంకా సవాళ్లుగానే ఉన్నాయి.

## వాట్సప్లో మరింత ప్రైవసీ.. మీడియా సేవ్ చేయడం కుదరదు!

వాట్సప్లో మనం ఎవరికైనా ఫొటోలు, వీడియోలు పంపితే వారు వాటిని గ్యాలరీలో సేవ్ చేసుకోవచ్చు. అలా అవతలి వారు సేవ్ చేసుకోకుండా చేయగలిగితే? సరిగ్గా ఇదే సదుపాయాన్ని వాట్సప్ ప్రస్తుతం అభివృద్ధి చేస్తోంది. దీంతో పాటు మరికొన్ని ప్రైవసీ సంబంధిత ఫీచర్లను వాట్సప్ తీసుకురాబోతోందని వాట్సప్కు సంబంధించిన సమాచారాన్ని అందించే వాబీటా ఇన్ఫో పేర్కొంది.

వాట్సప్ ఆండ్రాయిడ్ యాప్లో మనం ఎవరికైనా ఫొటోలు, వీడియోలు పంపినప్పుడు వారు గ్యాలరీలో సేవ్ చేసుకోకుండా యూజర్లకు ఓ ఆప్షన్ వాట్సప్ ఇవ్వనుంది. ప్రైవసీ సెట్టింగ్స్లో ఉండబోయే ఆ ఆప్షన్ను ఆన్ చేసుకున్నప్పుడు.. అవతలి వ్యక్తులు ఆ ఇమేజ్ను లేదా వీడియో సేవ్ చేయాలనుకున్నప్పుడు ‘సేవ్ చేయడం కుదరదు’ అనే సందేశం కనిపిస్తుంది. దీన్ని ఆఫ్ చేసుకున్నప్పుడు అవతలి వారు సేవ్ చేసుకోవచ్చు. వన్టైమ్ సెండ్ ఆప్షన్ ద్వారా కూడా ఇలా చేయొచ్చు. కానీ సంబంధిత మీడియాను వారు ఒకసారి మాత్రమే చూడగలరు.

ఎక్స్పోర్ట్ చాట్ హిస్టరీ విషయంలోనూ యూజర్కు మరో ప్రైవసీ ఫీచర్ను వాట్సప్ అందించబోతోంది. అడ్వాన్స్ చాట్ ప్రైవసీని ఆన్ చేసుకుంటే.. అవతలి వ్యక్తులు ఆ సందేశాలను ఎక్స్పోర్ట్ చేయలేరు. ప్రస్తుత డిస్అపియరింగ్ ఫీచర్ ద్వారా కూడా నిర్ణీత సమయం దాటిన తర్వాత ఆ సందేశాలు తొలగిపోయేలా సెట్టింగ్స్ మార్చుకునే వెసులుబాటు ఉంది. వాట్సప్ తీసుకురాబోయే ఫీచర్ కాస్త భిన్నంగా పనిచేస్తుంది.






### సెబీకి పత్రాలు దాఖలు

టాటా గ్రూపునకు చెందిన ఫైనాన్షియల్ సర్వీసెస్ సంస్థ టాటా క్యాపిటల్ తొలి పబ్లిక్ ఇష్యూకు సిద్ధమవుతోంది. రూ.15 వేల కోట్లు సమీకరించేందుకు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీకి కాన్ఫిడెన్షియల్ ప్రీ ఫైలింగ్ రూట్లో డీహెచ్ఆర్పీ సమర్పించింది. కొత్త షేర్ల జారీ, ఆఫర్ ఫర్ సేల్ పద్ధతిలో నిధుల సమీకరణ జరగనుంది.

టాటా క్యాపిటల్ను అప్పర్ లేయర్గా ఎన్బీఎఫ్సీగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గుర్తించింది. దీంతో ఈ సంస్థలు తప్పనిసరిగా 2025 సెప్టెంబర్ లోగా లిస్ట్ అవ్వాల్సి ఉంటుంది. ఈ మేరకు ఇప్పటికే బోర్డు ఆమోదం పొందింది. 2.3 కోట్ల ఈక్విటీ షేర్లను ఫ్రెష్ ఇష్యూ ద్వారా, ఆఫర్ ఫర్ సేల్ రూపంలో ప్రస్తుత వాటాదారులు తమ వాటాలను తగ్గించుకోనున్నారు. ప్రస్తుతం టాటా క్యాపిటల్లో టాటా సన్స్కు 93 శాతం వాటా ఉంది.

సెబీ నుంచి ఆమోదం పొంది పబ్లిక్ ఇష్యూకు వస్తే.. ఫైనాన్షియల్ సెక్టార్లో అతిపెద్ద ఐపీఓగా టాటా క్యాపిటల్ నిలవనుంది. టాటా గ్రూపు నుంచి ఇటీవల కాలంలో వస్తున్న రెండో అతిపెద్ద పబ్లిక్ ఇష్యూగా నిలవనుంది. అంతకుముందు టాటా టెక్నాలజీస్ (2023 నవంబరు) షేరు స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదు అయ్యింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో టాటా క్యాపిటల్ రూ.18,178 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది. రూ.3,150 కోట్ల లాభాన్ని ఆర్జించింది. లోన్ బుక్ రూ.లక్ష కోట్లు దాటింది.

## ఆ రెండింటి ఆధారంగా మున్సిపల్ బాండ్ల రేటింగ్

మున్సిపల్ బాండ్లకు ఎగవేత ముప్పు, ఎగవేత వల్ల కలిగే నష్ట అంచనా (ఈఎల్) ఆధారంగా రేటింగ్ ఇచ్చే ప్రక్రియను సెబీ కొనసాగించాలని అనుకుంటోంది. స్టాండర్డైజ్ రేటింగ్ ప్రక్రియకు ఇది అదనం. మౌలిక రంగంతో సంబంధముండే ప్రాజెక్టులు, పెట్టుబడి సాధనాలకు రేటింగ్ ఇచ్చేందుకు స్టాండర్డైజ్ రేటింగ్ ప్రక్రియతో పాటు ఈఎల్ ఆధారిత రేటింగ్ క్రియను కూడా ప్రస్తుతం రుణ రేటింగ్ సంస్థలు వాడుతున్నాయి. 'పీడీతో పాటు ఈఎల్ ఆధారంగా రేటింగ్ వల్ల మున్సిపల్ బాండ్ల రికవరీ అవకాశాలను సరిగ్గా ప్రతిబింబిస్తాయని మేం భావిస్తున్నాం. ప్రధానంగా మౌలిక సదుపాయాల సృష్టి, అభివృద్ధి కోసమే పట్టణ స్థానిక స్వపరిపాలన సంస్థలు/మున్సిపాలిటీలు బాండ్లను జారీ చేస్తాయ'ని చర్చా పత్రంలో సెబీ తెలిపింది. అందువల్ల మున్సిపల్ బాండ్లకు రేటింగ్ ఇచ్చేందుకు స్టాండర్డైజ్ రేటింగ్ ప్రక్రియకు అదనంగా ఈఎల్ ప్రక్రియను కూడా రుణ రేటింగ్ సంస్థలు కొనసాగించాలని ప్రతిపాదిస్తున్నట్లు అందులో పేర్కొంది. మున్సిపల్ బాండ్లలో ముప్పును అంచనా వేయడమే దీని వెనక ఉద్దేశమని తెలిపింది. ఈ ప్రతిపాదనపై ఏప్రిల్ 18 వరకు ప్రజలు అభిప్రాయాన్ని తెలియజేసేందుకు సెబీ అవకాశం ఇచ్చింది.





# రక్తంలో కొలెస్ట్రాల్ తగ్గాలంటే...

రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగితే స్ట్రోక్స్, గుండెపోటు వంటి సమస్యలు వస్తాయి. శరీరానికి ఆరోగ్యకరమైన కొవ్వు అవసరం. కానీ, ఆ కొవ్వుని సరైన స్థాయిలో ఉంచుకోవాలి. శరీరంలోని కొవ్వుని కరిగించడంలో వాము హెల్ప్ చేస్తుంది. దానిని ఎలా తీసుకోవాలో తెలుసుకోండి. రక్తంలో కొవ్వు.. కొవ్వు అనేది రక్తం, కణాల్లో కనిపించే మైనపు పదార్థం. శరీరంలోని కొవ్వుని కాలేయం ఎక్కువగా వాడుతుంది. మిగిలినది మనం తినే ఆహారం నుండి వస్తుంది. శరీరానికి కొవ్వు అవసరం. ఇది శరీరంలో విటమిన్ డి, హార్మోన్లు, ద్రవాలను తయారుచేస్తాయి. శరీర అవయవాల పనితీరుకు హెల్ప్ చేస్తుంది. కానీ, ఎక్కువ అయితే మంచిది కాదు. శరీరంలో ఇది చాలా ఎక్కువగా ఉంటే ఎల్‌డిఎల్ కొలెస్ట్రాల్ పెరుగుతుంది.



ఇది ఎక్కువ రోజులు కొనసాగితే గుండెలోని ధమనులకి మంచిది కాదు. దీని వల్ల గుండె జబ్బులు, స్ట్రోక్ ప్రమాదాన్ని పెంచుతుంది. అందుకే కొవ్వు స్థాయిని అదుపు చేయాలి. సహజంగా కొవ్వుని కంట్రోల్ చేసేందుకు వాము హెల్ప్ చేస్తుంది. వాములో పోషకాలు.. వాములో నియాసిన్, థయామిన్, సోడియం, ఫాస్పరస్, పొటాషియం, ప్రోటీన్, జింక్, ఐరన్, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, సోడియం, ఫొలేట్, విటమిన్ ఎ, మెగ్నీషియం, కాల్షియం వంటి విటమిన్స్, మినరల్స్ ఉన్నాయి. ఇందులో కొవ్వు ఆమ్లాలు, ఫైబర్, ప్రోటీన్స్, కార్బోహైడ్రేట్స్, యాంటీ ఆక్సిడెంట్స్ కూడా ఉన్నాయి. ఇందులో ముఖ్యమైన నూనె ఉంటుంది. కొవ్వుని ఎలా తగ్గిస్తుంది.. వాములోని ఫైబర్, ఫ్యాటీ యాసిడ్స్ ఆరోగ్యకరమైన కొలెస్ట్రాల్‌కి హెల్ప్ చేస్తాయి. ఇది ఆహారానికి రుచిని ఇస్తుంది. ముఖ్య పోషకాల స్టోర్ హౌస్. ఆయుర్వేదం వామును ఎక్కువగా సిఫార్సు చేస్తుంది. వాములో యాంటీ హైపర్లిపిడెమిక్ లక్షణాలు ఉన్నాయి. ఇవి కొలెస్ట్రాల్‌ని కంట్రోల్ చేస్తాయి. ఎలా తీసుకోవాలి.. వాము మంచిదే అయినప్పటికీ, ఎక్కువగా తీసుకోకూడదు. వాముని వంటలో వాడుతుంది. ఓ గ్లాస్ నీటిలో ఓ టీ స్పూన్ లేదా ఐదు గ్రాముల వాము వేసి స్టౌ ఆఫ్ చేయండి. కొన్ని నిమిషాలు అలానే మరిగించాలి. ఆ తర్వాత గోరువెచ్చగా ఉన్నప్పుడే తాగాలి. దీనిని నానబెట్టి తాగితే శరీరంలో థైమోల్ శోషణ వేగవంతం అవుతుంది. బెస్ట్ రిజల్ట్స్ కోసం ఉదయాన్నే తాగాలి. ఇది గుర్తుంచుకోండి.. వాముని ఎక్కువగా తీసుకుంటే కళ్ళు తిరిగి, వికారం, వాంతులు అవుతాయి. దీని వల్ల అలర్జీ వచ్చే అవకాశం ఉంది. వాముని శారీరక స్థితిని బట్టి వైద్యుల సలహా మేరకు తీసుకోవాలి. వాము ప్రయోజనా లు పొందడానికి దీనిని ఆహారంలో తీసుకోవాలి. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం.



# పెద్దవారికి థైరాయిడ్ ఉంటే..



ఈ రోజుల్లో థైరాయిడ్ సమస్యతో బాధపడేవారి సంఖ్య ఎక్కువవుతోంది. వృద్ధుల్లోనూ థైరాయిడ్ సమస్య ఎదురవుతోంది. వయస్సు మీద పడినవారిలో ఎక్కువగా హైపోథైరాయిడి జం వచ్చే అవకాశం ఉంది. వృద్ధుల్లో థైరాయిడ్ హార్మోన్ మోతాదులు తగ్గుతుంది, ఇది వయసుతో పాటు నెమ్మదిగా ఎక్కువవుతుంది కూడా. అయితే, చాలా మందికి హైపోథైరా యిడిజం ఉన్నట్లు తెలియదు. లక్షణాలు సరిగ్గా కనిపించకపోవ డం, వేరే అనారోగ్యాల కారణంగా.. హైపోథైరాయిడిజం ఉందని తెలుసుకోలేరు. థైరాయిడ్ హార్మోన్ మోతాదులు తగ్గితే.. శరీరంలో అవయవాల పనితీరు నెమ్మదిస్తుంది. థైరా యిడ్ హార్మోన్ విడదుల తక్కువైతే.. జ్ఞాపకశక్తి తగ్గిపోవచ్చు, చర్మం పొడిబారటం, మలబద్ధకం, బరువు పెరగడం వంటి సమస్యలు ఎదురవుతాయి. వృద్ధుల్లో హైపోథైరాయిడిజమ్ లక్షణాలు ఎలా ఉంటాయో ఈ స్టోరీలో చూద్దాం. కీళ్లు, కండరాలు నొప్పులు.. వయస్సు మీద పడేకొద్దీ.. కీళ్లు, కండరాల నొప్పులు రావడం సహజం అయితే, శరీరంలో థైరాయిడ్ స్థాయిలు తగ్గినా.. కీళ్లు, కండరాల నొప్పులు వచ్చే అవకాశం ఉంది. . హైపోథైరాయిడిజమ్‌లో జీవక్రియ నెమ్మదిస్తుంది, దీంతో ఒంట్లో నీరు ఎక్కువవుతుంది. ఇది కీళ్లు, కండరాల నొప్పులకు దారితీస్తుంది. ముఖ్యంగా కాళ్లలోని పెద్ద కండరాల నొప్పులు వచ్చే ప్రమాదం ఉంది. కొలెస్ట్రాల్ పెరుగుతుంది.. థైరాయిడ్ హార్మోన్ల మోతాదు తక్కువైతే.. శరీరం కొలెస్ట్రాల్‌ను విడగొట్టలేదు. చెడ్డ కొలెస్ట్రాల్‌ను తొలగించలేదు. దీంతో రక్తంలో కొలెస్ట్రాల్ మోతాదులు పెరిగిపోతాయి. మలబద్ధకం.. శరీరంలో థైరాయిడ్ హార్మోన్ హార్మోన్లు పడిపోతే.. మలబద్ధకం సమస్య ఎదురయ్యే అవకాశం ఉంది. థైరాయిడ్ హార్మోన్ తక్కువైతే.. శరీరంలో పేగు కదలకలు మందగిస్తాయి. దీని కారణంగా స్టూల్ మూవ్‌మెంట్ తక్కువగా ఉంటుంది.గుండె సమస్యలు.. హైపోథైరాయిడిజమ్ వల్ల రక్తం పరిమాణం తగ్గుతుంది. గుండె కండర సంకోచాలు బలహీనమవుతాయి. గుండె వేగం నెమ్మదిస్తుంది. ఇవన్నీ గుండె సమస్యలకు దారితీస్తాయి. గుండె పంపింగ్ సామర్థ్యం తగ్గితే నీరసం ఆవహిస్తుం టుంది. నెమ్మదిగా నడుస్తుంటారు. సమస్య మరింత తీవ్రమైతే ఊపిరితిత్తుల్లో, కాళ్లలో నీరు చేరుతుం ది. ఇది ఆయాసం, కాళ్ల వాపులకు దారితీ స్తుంది. మానసిక సమస్యలు.. థైరాయిడ్ పనితీరు తగ్గితే.. కుంగుబాటు (డిప్రెషన్)కు దారితీస్తుంది. కొందరు భ్రాంతులకూ లోనవుతుంటారు. మతిమరుపు.. జ్ఞాపకశక్తి తగ్గటం, ఏకాగ్రత కుదరకపోవటం, నిర్ణయాలు సరిగా తీసుకోలేకపో వటమూ హైపోథైరాయిడిజమ్ లక్షణాలు కావొచ్చు. ఎందుకంటే మెదడు పనితీరు, విషయగ్రహణ, మానసిక స్థితి తీరుతెన్నుల్లో థైరాయిడ్ హార్మోన్లు కీలక పాత్ర పోషిస్తాయి. ఇవి తగ్గిపోతే వీటి పనితీరూ మారిపోతుంది.

# పెదాలు నల్లగా మారి పగులుతున్నాయా..



చలికాలం వచ్చిదంటే చాలు.. చాలా మందికి పెదవులు పగిలిపోతాయి. ఈ సమస్యని దూరం చేయాంటే ఏం చేయాలో చూద్దాం. చలికాలం వచ్చిదంటే చాలు. చర్మ సమస్యలు వస్తాయి. అందులో ముఖ్యంగా పెదాలు కూడా పగులుతుంటాయి. దీంతో చాలా ఇబ్బందిగా ఉంటుంది. ఇలాంటి సమస్యల్ని దూరం చేయాలంటే కొన్ని టిప్స్ పాటించాలి. అవేంటో తెలుసుకోండి. గ్రీన్ టీ వాడిన బ్యాగ్స్‌ని వేడినీటిలో నానబెట్టి తర్వాత పెదాలపై అప్లై చేసి మసాజ్ చేయడం వల్ల పెదాలపై నలుపుని తగ్గిస్తాయి. రెగ్యులర్‌గా ఇలా చేస్తే పెదాలపై నలుపు తగ్గుతుంది. ఈ టిప్ వారానికి రెండు సార్లు ఫాలో అవ్వొచ్చు. కొబ్బరి నూనె.. కొబ్బరి నూనెలో మాయిశ్చరైజర్ గుణాలు ఉన్నాయి. ఇవి పెదవుల అందాన్ని, మృదుత్వాన్ని పెంచడానికి హెల్ప్ చేస్తాయి. కాబట్టి రోజూ రాత్రి పడుకునే ముందు కొబ్బరినూనె అప్లై చేయడం మంచిది. పసుపు.. కొందరి పెదాలు నల్లగా మారుతుంటాయి. అలాంటి సమస్యని దూరం చేయాలంటే పాలలో పసుపుని బాగా కలిపి పెదాలపై అప్లై చేయాలి. కాసేపటి తర్వాత మెల్లిగా మసాజ్ చేస్తూ పెదాలను క్లీన్ చేయాలి. బాదం ఆయిల్.. బాదం ఆయిల్‌లో మాయిశ్చరైజింగ్ గుణాలు కూడా ఉన్నాయి. ఇది పెదాలను హైడ్రేట్‌గా ఉంచడంలో సాయపడతాయి. దీనివల్ల పెదాల అందాన్ని పెంచుతాయి. దోసకాయ.. దోసకాయ తురుము కూడా పెదాలని అందంగా చేస్తుంది. అందుకోసం ముందుగా దోసకాయని తురుములా చేయాలి. అందులో నుంచి రసాన్ని పిండాలి. పెదవులపై ఈ రసాన్ని రాయండి. దీని వల్ల పెదాలపై నలుపు తగ్గుతుంది. పెదాలు పగలకుండా ఉంటాయి. రోజ్ వాటర్.. రోజ్ వాటర్ ఓ ఆస్ట్రింజెంట్. దీన్ని అప్లై చేస్తే పెదాల నుండి టాక్సిన్స్ తగ్గి పెదాలు అందంగా మారతాయి. కాబట్టి, రెగ్యులర్‌గా ఈ రోజ్ వాటర్ అప్లై చేస్తే పెదాలు మాయిశ్చర్ అవుతాయి. పెదాలపై తేమ పెరుగుతుంది. తేనె.. తేనె కూడా నేచురల్ మాయిశ్చరైజర్. దీన్ని పెదాలపై అప్లై చేస్తే పెదాలు హైడ్రేట్ అవుతాయి. దీంతో పొడిబారడం సమస్య తగ్గి పెదాలు పగిలిపోవడం వంటి సమస్యలు తగ్గుతాయి. ఇలాంటి సహజ పదార్థాలు వాడడం వల్ల ఎలాంటి సమస్యలు ఉండవు. నిమ్మరసం.. నిమ్మరసం అనేది ఓ సహజ బ్లీచింగ్ ఏజెంట్. నిమ్మరసాన్ని పెదాలపై రాయాలి. 10 నిమిషాల తర్వాత కడిగితే పొడిబారడం తగ్గుతుంది. దీని వల్ల పెదాలపై చర్మాన్ని సున్నితంగా మారుస్తుంది. పెదాలు పగలవు. కలబందలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, మాయిశ్చరైజింగ్ గుణాలు ఉన్నాయి. దీనిని పెదాలపై అప్లై చేస్తే పొడి పెదాలు, ఇతర సమస్యలు దూరవుతాయి. అందుకే రెగ్యులర్‌గా ఈ టిప్ ఫాలో అయితే పెదాలు పగలడం, నల్లగా మారడం వంటి సమస్యలు ఉండవు.















# మీ పిల్లలు తినేప్పుడు ఫోన్ చూస్తున్నారా..?

ఈ రోజుల్లో పిల్లలకు ఫోన్ చూస్తూ తినడం అలవాటైపోయింది. అయితే, ఈ అలవాటు వారి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈ రోజుల్లో స్మార్ట్‌ఫోన్ నిత్యావసర వస్తువుగా మారింది. ప్రతి ఒక్కరూ స్మార్ట్‌ఫోన్‌ను ఉపయోగిస్తున్నారు. పిసి పిల్లల్లోనూ ఫోన్ వాడకం వ్యసనంగా మారుతోంది. చాలా మంది అమ్మలు.. పిల్లలకు ఫోన్ చూపిస్తూ అన్నం తినిపిస్తూ ఉంటారు. భోజనం తినడానికి కొంచెం మారం చేసినా.. ఫోన్ పిల్లల ముందు పెట్టేస్తుం టారు అమ్మలు. ఒక అధ్యయనం ప్రకారం, 2 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలలో 90 శాతం మంది మొబైల్ ఫోన్‌లను చూస్తూ ఆహారం తింటున్నారని తేలింది. పిల్లల కడుపు నిండుతుందని అనుకుంటున్నారు కానీ.. ఫోన్ చూసి ఆహారం తినడం వల్ల అనేక దుష్ప్రభావాలు ఎదురవుతాయని నిపుణులు చెబుతున్నారు. ఈ పద్ధతి క్రమంగా పిల్లలకు అలవాటుగా మారి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పాడుచేస్తుంది. ఫుడ్ టేస్ట్ చూడలేరు.. పిల్లలు మొబైల్ చూస్తూ తింటే.. అతను ఎంత తింటున్నాడో అతనికి తెలియదు. వారి ప్లేట్‌లో ఏ ఫుడ్ ఉందో కూడా చూడరు. అటువంటి పరిస్థితిలో, ఒకరు అవసరానికి మించి తింటారు, ఇది ఊబకాయం ముప్పును పెంచుతుంది. మొబైల్ చూస్తూ ఆహారం తినడం వల్ల, పిల్లలు ఆహారాన్ని రుచి చూడటం మరచిపోతారు. తిండి బాగుందో లేదో అతనికి అర్థం కాదు. పిల్లవాడు మొబైల్ చూస్తూ తింటాడు, ఎప్పుడు ఆహారం తిన్నాడో కూడా అతనికి గుర్తిండదు. ఆహారం ఆలస్యంగా జీర్ణమవుతుంది.. భోజనం చేస్తూ ఫోన్ చూడటం వల్ల జీవక్రియ రేటు తగ్గుతుంది. దీని వల్ల ఆహారం ఆలస్యంగా జీర్ణమవుతుంది, కొవ్వును కాల్చే ప్రక్రియ కూడా మందగిస్తుంది. మీ చిన్నారి ఫోన్ చూస్తూ తింటుంటే, ఫిజికల్‌గా యాక్టివ్‌గా లేకపోతే.. అతని జీవక్రియ మందగించే అవకాశం ఉంది.

తల్లి-పిల్లల బంధంపై ప్రతికూల ప్రభావం పడుతుంది.. పిల్లలు స్మార్ట్‌ఫోన్‌కు ఎడిక్ట్ అయితే.. తల్లిదండ్రులతో అతని బాండింగ్‌పా ఎఫెక్ట్ పడుతుంది. పిల్లలు స్మార్ట్ ఫోన్ చూస్తూ తింటుంటే.. వాళ్లు అన్నం తినిపిస్తున్న అమ్మ వంక కూడా చూడడు. ఈ అలవాటు తల్లీ, బిడ్డ బంధంపై చెడు ప్రబావం చూపుతుంది. అంతేకాదు.. పిల్లల మెదడుకు కూడా హానికరం చేస్తుంది. కళ్లకు హాని చేస్తుంది.. పిల్లలు స్మార్ట్‌ఫోన్ చూస్తూ ఉంటే.. వారి కళ్లు కూడా బలహీనపడతాయి. మహమ్మారి తర్వాత పిల్లల్లో మయోపియా పెరగడానికి ఈ అలవాటు కూడా ఒక కారణం. ఇలా మానిపించండి.. పిల్లలు తమ తల్లిదండ్రులను చూసి అన్నీ నేర్చుకుంటారు. మీరు భోజన సమయంలో స్మార్ట్‌ఫోన్, లాఫ్‌టాప్‌కు చూడకూడదని గుర్తుంచుకోండి. పిల్లలకు ఫోన్ చూస్తూ తినే అలవాటు ఉంటే, వాళ్లకు ఫుల్ ఆకలిగా ఉన్నప్పుడే భోజనం పెట్టండి. మీ బిడ్డ ఆకలితో ఉన్నప్పుడు, అతను అల్లరి చేయండు,మొబైల్ గురించి ఆలోచించడు. కేవలం భోజనంపైనే ధ్యాస పెడతారు. మొబైల్ లేకుండా ఐదు నిమిషాల పాటు వారికి ఆహారం పెట్టడానికి ప్రయత్నించండి. అతను సరిగ్గా తింటే, ఈ సమయాన్ని పెంచవచ్చు. మీ పిల్లలకు భోజనం పెట్టేప్పుడు.. వాళ్లతో మాట్లాడుతూ ఉండండి. ఫుడ్ టేస్ట్, రంగు గురుంచి అడగండి. నవ్వుతూ, జోకులేస్తూ, సరదాగా గడిపితే మొబైల్ ఫోన్ చూపించి పిల్లలకు తిండి పెట్టాల్సిన అవసరం ఉండదు.

# రోజుకు 6 గంటలు కూర్చునే ఉంటున్నారా..








శారీరక శ్రమ లేకపోతే.. అనేక ఆరోగ్య సమస్యల ముప్పు పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ రోజుల్లో డెస్క్ జాబ్ చేసేవారి సంఖ్య ఎక్కువైంది. కంప్యూటర్, లాప్‌టాప్‌ల ముందే గంటల కొద్దీ సమయం గడుపుతున్నారు. ఆఫీస్ పని పూర్తైన తర్వాత కూడా.. టీవీ, ఫోన్లు చూస్తూ టైమ్‌పాస్ చేసేస్తుంటారు. ఫలితంగా చాలామంది రోజంతా ఇంట్లో ఎలాంటి శారీరక శ్రమ లేకుండా గడుపుతున్నారు. ఇంట్లో ఉండేవారు కూడా బద్ధకం కారణంగా సోఫాలకు, బెడ్‌లకే అతుక్కుపోయి ఉంటున్నారు. రోజూ పగిటి పూట ఆరు గంటలు, అంతకంటే ఎక్కువ సమయం కూర్చునే ఉండటం లేదా పడుకుని ఉండేవారు, శారీరశ్రమ లేనివారు.. నిశ్చల జీవనశైలి ఫాలో అవుతున్నట్లు అర్థం అని నిపుణులు చెబుతున్నారు. శారీరక శ్రమ లేకపోతే అనేక ఆరోగ్య సమస్యలకు ఆహ్వానం పలికినట్లే అని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల తెలియకుండానే మన శరీరానికి బద్ధకం అలవాటవుతుంది. నిశ్చల జీవనశైలి కారణంగా.. అనేక ఆరోగ్య సమస్యల ముప్పు పెరుగుతుంది, మానసిక స్థితిపై కూడా ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. నిశ్చల జీవనశైలి కారణంగా ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయో ఈ స్టోరీలో చూద్దాం. గుండె జబ్బులు ముప్పు పెరుగుతుంది.. తగినంత శారీరక శ్రమ లేకపోతే.. గుండె జబ్బుల ముప్పు పెరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నిశ్చలజీవనశైలి కారణంగా కార్డియోమయోపతి సమస్య వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. కార్డియోమయో పతి వల్ల గుండెకు ఆక్సిజన్-రిచ్ బ్లడ్ పంపింగ్ తగ్గుతుంది. శారీరక శ్రమ లేకపోతే.. శరీరంలో కొవ్వు, చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. చెడు కొలెస్ట్రాల్ గుండె సమస్యలు, హార్ట్ ఎటాక్ ప్రమాదాన్ని పెంచుతుంది. ఉబకాయం.. తగినంత శారీరక శ్రమ లేకపోతే.. శరీరంలో క్యాలరీ బర్న్ తగ్గుతుంది. నిశ్చల జీవనశైలి కారణంగా.. శరీరంలో కొవ్వు పేరుకుపోతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడానికి, పెద్దలు, యుక్తవయస్కులు వారానికి కనీసం రెండున్నర గంటలు శారీరక శ్రమలో పాల్గొనాలని నిపుణులు సూచిస్తున్నారు. నిశ్చల జీవనశైలి అధిక బరువు, ఊబకాయానికి దారితీయవచ్చని తాజా అధ్యయనం పేర్కొంది. మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది.. వ్యాయామం చేసినప్పుడు.. మెదడు సెరోటోనిన్ వంటి న్యూరోట్రాన్స్మిటర్ల విడుదలను ప్రేరేపిస్తుంది. సెరోటోనిన్ మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది, ఒత్తిడిని తగ్గిస్తుంది. నిశ్చల జీవన శైలి ఫాలో అయ్యేవారిలో.. సెరొటోనిన్ విడుదల తక్కువగా ఉంటుంది. చెడు కొలెస్ట్రాల్ పెరుగుతుంది.. తగినంత శారీరక శ్రమలేకపోతే.. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. చెడు కొలెస్ట్రాల్ లెవల్స్ ఎక్కువైతే.. ధమనులలో పేరుకుపోతుంది, ఫలకం ఏర్పడుతుంది, రక్త నాళాలు సంకుచితం అవుతాయి. ఈ సంకుచితం.. రక్త ప్రవాహాన్ని పరిమితం చేస్తుంది, అధిక చెడు కొలెస్ట్రాల్ స్థాయిల కారణంగా.. గుండె రక్తనాళాల్లో పూడికలు ఏర్పడే ముప్పు ఎక్కువవుతుంది. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగితే.. గుండె సమస్యలు, స్ట్రోక్, హార్‌ఎటాక్, హైపర్‌టెన్షన్ వంటి తీవ్ర సమస్యల ముప్పు పెంచుతుంది. టైప్-2 డయాబెటిస్ ముప్పు పెరుగుతుంది.. ఫిజికల్‌గా యాక్టివ్‌గా లేకపోతే.. శరీరం ఇన్సులిన్‌కు తక్కువగా స్పందిస్తుంది. దీంతో టైప్2 డయాబెటిస్ వచ్చే ముప్పు పెరుగుతుంది. పిల్లలతోపాటు పెద్దలూ రోజూ అరగంటైనా వ్యాయామం, శారీరక శ్రమ, యోగా చేస్తే ఎన్నో అనారోగ్యాల నుంచి రక్షణ పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.



# విటమిన్ డి లోపం ఉందా.. ఇలా చేయండి..



విటమిన్ డి లోపం అనేది నేడు చాలా మంది ఎదుర్కొంటున్న ముఖ్య సమస్య. దీనిని తగ్గించుకునేందుకు ట్యాబ్లెట్స్ వేసుకుంటారు. అలా కాకుండా కొన్ని జాగ్రత్తలు కూడా తీసుకోవచ్చు. అవేంటో చూద్దాం.

విటమిన్ డి లోపం ఉందా.. ఇలా చేయండి..

విటమిన్ డి లోపం.. మిగతా సమయాల్లో కంటే చలికాలంలో ఎక్కువగా ఈ సమస్య వస్తుంది. దీని వల్ల చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. దీంతో ఇమ్యూనిటీ తగ్గడం, ఎముకల సమస్యలు చర్మ, జుట్టు సమస్యల వంటివి వస్తాయి. ఇలాంటివన్నీ దూరమవ్వాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అవేంటో తెలుసుకోండి.

విటమిన్ డి.. విటమిన్ డి అనేది సహజంగానే అందుతుంది. కొన్ని కారణాలతో దీనిని తగిన విధంగా అందకపోతే విటమిన్ డి లోపం సమస్య వస్తుంది. దీని నుంచి బయట పడాలంటే మందులు వాడొచ్చు. అది డాక్టర్ సలహాతోనే తీసుకోవాలి. వీటితో పాటు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. సాధారణంగా మనం మధ్యాహ్నం, రాత్రి సమయంలో ఫ్యాటీ ఫుడ్స్ తింటాం. కాబట్టి, సరైన టైమ్‌కి తినేలా చూసుకోండి. కొవ్వు పదార్థాలు తినకపోతే ఓ చెంచా నెయ్యి తినొచ్చు. విటమిన్ డి ట్యాబ్లెట్స్ తీసుకుంటే నెయ్యి తర్వాతే తీసుకోవాలి. నెయ్యి గుడ్ ఫ్యాట్స్. అందుకే నెయ్యి తర్వాత విటమిన్ డి ట్యాబ్లెట్స్ తీసుకోవాలి.

విటమిన్ డి ఓ ముఖ్యమైన కొవ్వు. మీరు ఎక్కువ బెనిఫిట్స్ పొందాలనుకుంటే కొవ్వు పదార్థాలు తినడం, తిన్న వెంటనే ఫ్యాటీ ఫుడ్స్ తింటే బెనిఫిట్స్ అందుతాయి. ఉదయం, సాయంత్రం ఎప్పుడైనా తినొచ్చు. ఫ్యాటీ ఫుడ్స్ మాత్రం తీసుకోవాలి.

డాక్టర్ సలహా.. ఎప్పుడైనా సరే విటమిన్ డి ట్యాబ్లెట్స్ డాక్టర్ సలహా తర్వాతే తీసుకోవాలి. అది కూడా వారు రక్త పరీక్ష చేశాకే ఇస్తారు. అలానే తీసుకోవాలి. ఎందుకంటే చాలా మందికి వేర్వేరు డొసేజెస్ ఉంటాయి. అందుకే అలానే తీసుకోవాలి. సాధ్యమైనంత వరకూ సహజ మార్గాల ద్వారా దీన్ని తీసుకోవచ్చు. వీటితో పాటు.. రోజుకి 10 నిమిషాల పాటు సూర్యరశ్మిలో ఉండాలి. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకూ సూర్యరశ్మికి ఉంటే విటమిన్ డి స్థాయిలు పెరుగుతాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. కొన్ని రోజులు రెగ్యులర్‌గా ట్యాబ్లెట్స్ తీసుకుంటే సమస్య తగ్గుతుంది. తర్వాత కొన్ని రోజులు మళ్ళీ సమస్య వస్తుంది. కాబట్టి, రెగ్యులర్‌గా విటమిన్ డి స్థాయిని రెగ్యులర్‌గా చెక్ చేయాలి.



# సేతుపతి సరసన?

తన తదుపరి చిత్రం కోసం విజయ్ సేతుపతిని ఎంపిక చేసుకుని ఆశ్చర్య పరిచిన పూరి జగన్నాథ్... ఇప్పుడు మరో టాలెంటెడ్ నటిని తన ప్రాజెక్ట్ లోకి తీసుకున్నారని తెలు స్తోంది. అందానికి, అభినయానికి కేరాఫ్ అడ్రెస్ అయిన టబు.. పూరి చిత్రానికి సైన్ చేసిందని సమాచారం!!

# వారియర్ గర్ల్‌ఫ్రెండ్

'ది గర్ల్ ఫ్రెండ్'గా సినీ ప్రియుల్ని అలరించేందుకు సిద్ధమవుతోంది నటి రష్మిక. ఆమె ప్రధాన పాత్రలో నటించిన ఈ నాయికా ప్రాధాన్య చిత్రాన్ని రాహుల్ రవీంద్రన్ తెరకెక్కించిన సంగతి తెలిసిందే. అల్లు అరవింద్ సమర్పణలో ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మించారు. దీక్షిత్ శెట్టి హీరో. ఈ సినిమా త్వరలో థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే శనివారం రష్మిక పుట్టినరోజు సందర్భంగా ఆమె కొత్త పోస్టర్‌తో పాటు "రేయి లోలోతుల సితార" అంటూ సాగే పాట టీజర్‌ను విడుదల చేశారు. ఆ కొత్త పోస్టర్‌లో రష్మిక కత్తి, గన్‌తో వారియర్ లుక్‌లో కనిపించిన తీరు ఆసక్తి రేకెత్తించింది. "బలమైన భావోద్వేగాలు నిండిన అందమైన ప్రేమకథతో రూపొందిన చిత్రమిది. నిర్మాణానంతర పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తాం" అని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమాకి సంగీతం: హేషమ్ అబ్దుల్ వహాబ్.





# ఎన్టీఆర్‌తో పాట.. ఒత్తిడిగా ఉంది: హృతిక్

తనకెంతో ఇష్టమైన సహనటుడు కథానాయకుడు ఎన్టీఆర్ అన్నారు బాలీవుడ్ హీరో హృతిక్ రోషన్. ప్రస్తుతం వీళ్లిద్దరి కలయికలో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం 'వార్ 2'. అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్న ఈ సినిమాని యశ్ రాజ్ ఫిల్మ్స్ సంస్థ నిర్మిస్తోంది. ఇది ప్రస్తుతం ముగింపు దశ చిత్రీకరణలో ఉండగా.. దీనికి సంబంధించి కొన్ని ఆసక్తికర విశేషాల్ని హృతిక్ రోషన్ ఓ వేడుకలో పంచుకున్నారు. "ఈ చిత్రంలో భాగమైనందుకు నాకెంతో గర్వంగా ఉంది. ఒక్క పాట మినహా చిత్రీకరణ దాదాపు పూర్తయింది. త్వరలో చేయనున్న ఆ పాట నాకు.. ఎన్టీఆర్‌కు మధ్య ఉండనుంది. దాని విషయంలో కొంచెం ఒత్తిడిగా ఉంది. ఎందుకంటే తారక్ గొప్ప నటుడు. ఆ పాటని నేను బాగా చేస్తానని ఆశిస్తున్నా. ఈ 'వార్ 2' పార్ట్:1 కంటే భారీగా.. మరింత అద్భుతంగా ఉండనుందని ప్రేక్షకులకు మాటిస్తున్నా. ఆగస్టు 14న ఈ చిత్రాన్ని చూసేందుకు నేనూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నా" అని హృతిక్ తెలిపారు. ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్‌లో హృతిక్ రా ఏజెంట్ మేజర్ కబీర్‌గా కనిపించనుండగా.. వీరేంద్ర రఘునాథ్ అనే మరో శక్తిమంతమైన పాత్రలో ఎన్టీఆర్ కనిపించనున్నట్లు సమాచారం.



# 'ముత్తయ్య' సినిమా కల

వయసు ఏడు పదులు. సినిమాల్లో నటించాలనేది కల. ఆ వయసులో తన కలని నెరవేర్చుకోవడం కోసం ఆ వృద్ధుడు చేసిన ప్రయాణం ఎలా సాగిందో తెలియాలంటే 'ముత్తయ్య' చూడాల్సిందే. త్వరలోనే ఈటీవీ విన్‌లో ప్రదర్శితం కానున్న ఈ సినిమాకి భాస్కర్ మౌర్య దర్శకత్వం వహించారు. వంశీ కారుమంచి, వృందా ప్రసాద్ సంయుక్తంగా నిర్మించారు. 'బలగం', 'బాపు' చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న కె.సుధాకర్ రెడ్డి, అరుణ్ రాజ్, పూర్ణచంద్ర, మౌనిక బొమ్మ కీలకపాత్రలు పోషించారు. కామెడీ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రం పలు చిత్రోత్సవాల్లో ప్రదర్శితమై పురస్కారాల్ని సొంతం చేసుకుంది. నిర్మాతలు మాట్లాడుతూ "కంటెంట్ ప్రధానంగా సాగే ఓ గొప్ప చిత్రమిది. ఓ వృద్ధుడి కలని.. ఆ కల కోసం చేసిన ప్రయాణాన్ని ఎంతో స్ఫూర్తిదాయకంగా తెరపైకి తీసుకొచ్చారు దర్శకుడు భాస్కర్ మౌర్య. అసోసియేట్ నిర్మాత హేమంత్ కుమార్, ఛాయాగ్రాహకుడు, సహనిర్మాత దివాకర్ మణి చక్కటి సహకారం అందించారు. ఈటీవీ విన్ ఎన్నో క్లాసిక్ సినిమాల్ని స్ట్రీమింగ్ చేసింది. ఈ వేసవి చివర్లో 'ముత్తయ్య' ఈ వేదికపై సందడి చేస్తుంద"ని తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: కార్తీక్ రోడ్రిగ్జ్.




# ప్రియమారా.. మౌనాల చాటు మాటలే తెలియదా!

ప్రదీప్ మాచిరాజు, దీపికా పిల్లి జంటగా నితిన్ – భరత్ సంయుక్తంగా తెరకెక్కించిన చిత్రం 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి'. మాంక్స్ అండ్ మంకీస్ సంస్థ నిర్మించింది. సత్య, మురళీధర్ గౌడ్, వెన్నెల కిశోర్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈ నెల 11న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే ఈ చిత్ర నాలుగో గీతాన్ని శనివారం విడుదల చేశారు. "ప్రియమార.. మౌనాల చాటు మాటలే తెలియదా" అంటూ సాగిన ఈ మెలోడీ పాటకు రథన్ స్వరాలు సమకూర్చగా.. రాకేందు మౌళి సాహిత్యమందించారు. శరత్ సంతోశ్, లిప్సిక సంయుక్తంగా ఆలపించారు. పాటలో ప్రదీప్ – దీపిక కెమిస్ట్రీ ఆకర్షణగా నిలిచింది. "వినూత్నమైన ప్రేమకథతో రూపొందిన కుటుంబ కథా చిత్రమిది. వినోదంతో పాటు కథలోని మలుపులు అందర్నీ అలరిస్తాయి" అని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమాకి కూర్పు: కోదాటి పవన్ కల్యాణ్, ఛాయాగ్రహణం: ఎంఎన్ బాలరెడ్డి.

# అక్షయ్ ఖన్నా అరంగేట్రం

ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ (PVCU)ను ప్రేక్షకులను పరిచయం చేసిన 'హను–మాన్' పాన్–ఇండియా విజయం తర్వాత, ఈ ఫ్రాంచైజీలోని మూడవ ప్రాజెక్ట్ "మహాకాళి". PVCUలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుంది. RKD స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రం లేటెస్ట్ అప్‌డేట్ ఏమిటంటే, ఇటీవల 'చావా'లో తన పవర్ ఫుల్ నటనతో చెరగని ముద్ర వేసిన బాలీవుడ్ స్టార్ అక్షయ్ ఖన్నా "మహాకాళి" తారాగణంలో చేరబోతున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి!!



Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,